ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

SUNDAY 06TH SEPTEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 172 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 06 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :172 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం

న్యూఢిల్లీ,సెప్టెంబర్5రష్యా-ఉక్రెయిన్ యుద్ధం లో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి చర్చలకు అమెరికా ప్రతినిధులు మాస్కో చేరుకున్న వేళ రష్యా-ఉక్రెయిన్ తాత్కాలికంగా దాడులను నిలిపివేశాయి. జెలెన్‌స్కీ, పుతిన్ ప్రకటించిన 3 రోజుల విరామం శాశ్వత శాంతి ఒప్పందానికి బాటలు వేస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. రష్యా అధ్యక్ష భవనం ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ప్రకారం, శనివారం అర్ధరాత్రి నుంచి కీవ్‌పై మూడు రోజుల పాటు ఎలాంటి దాడులు జరపకూడదని పుతిన్ ఆదేశించారు. అమెరికా ప్రతినిధుల ఉక్రెయిన్ పర్యటన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విట్‌కాఫ్, కుష్నర్ శనివారం మాస్కో చేరుకున్నారు.



## 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్...

- దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్
- హైదరాబాద్‌లో టీసీఎస్ రూ.70వేల కోట్ల పెట్టుబడి
- గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో క్యాంపస్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కీలక సమావేశం
- దేశానికే ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు: సిఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్ 5:హైదరాబాద్‌లో భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ ఏకంగా రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్‌తో వేలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండటంతో

➢ మిగతా 2వ పేజిలో..

## 11 రోజుల తర్వాత సజీవంగా మరో ఇద్దరు

- 60 ఏళ్ల మహిళను రక్షించిన సిబ్బంది
- ఇంకా తీవ్రంగా శ్రమిస్తున్న రెస్క్యూ బృందాలు
- ఇప్పటివరకు 1,344కు చేరిన మృతుల సంఖ్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్5 నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదలు, కొండచరియల విరిగిపడటంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విపత్తు సంభవించి 11 రోజులు గడిచినా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసేందుకు భద్రతా బలగాలు, అంతర్జాతీయ రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం ఇద్దరిని సజీవంగా రక్షించడం ఆశలు రేకెత్తించింది. ఒక విదేశీయుడిని అపర్ త్రిశూలీ-1 జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి బయటకు తీసుకురాగా, మరో మహిళను నువాకోట్ జిల్లా బిదూర్‌లో కాపాడారు. మరోవైపు వరదల్లో ఇప్పటివరకూ మృతి చెందిన వారి సంఖ్య 1,344కు చేరింది. భోటేకోశీ వరదల ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న అపర్ త్రిశూలీ-1 ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఓ విదేశీయుడిని నేపాల్ సైన్యం సజీవంగా బయటకు తీసింది. రెస్క్యూ అనంతరం అతడిని

➢ మిగతా 2వ పేజిలో..

## కేబినెట్ మార్పు చేర్పులకు కసరత్తు!?

- అసెంబ్లీ సమావేశాలు ముగియగానే కార్యాచరణ
- ప్రస్తుతం కేబినెట్‌లో మూడు ఖాళీలు
- నామినేటెడ్ పదవులు కూడా ఒకే సారి భర్తీ
- సరిగ్గా పని చేయని వారికి తప్పని ఉద్వాసన



హైదరాబాద్,సెప్టెంబర్5 తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనలో అత్యంత కీలకమైన రాజకీయ ఘట్టానికి తెరలేపుతోంది. మంత్రివర్గంలో మార్పుచేర్పులు ,ఖాళీల భర్తీ ప్రక్రియను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి

# సిరిసిల్ల, సిద్దిపేటపై దండయాత్ర

- అక్కడా కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం
- కేసీఆర్ కాస్కో.. మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే
- అసెంబ్లీకి రా.. లేకపోతే రాజీనామా చేసి తప్పుకో..
- ప్రజల పన్నుల డబ్బును దొబ్బితింటున్న
- నాయకుడిని డిస్మిస్ చేయాలా... వద్దా?
- సొంత ఆడబిడ్డను గెంటేసిన వాడిది సంస్కారమా?
- 30నెలల్లో రైతులకు రూ.1.70లక్షల కోట్లు బదిలీ
- 2034లోగా కోటీశ్వరులుగా కోటిమంది ఆడబిడ్డలు
- నల్లగొండ జిల్లా నకిరేకల్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



నల్లగొండ, సెప్టెంబరు 5 : తెలంగాణ తులసివనంలో చీడలా ఉన్న బీఆర్ఎస్ గంజాయి మొక్కను పీకేస్తామని.. త్వరలో సిరిసిల్ల, సిద్దిపేటలపై దండయాత్ర చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బావ, బావమరుదులు బంధువులనే తెచ్చుకుంటారో, బానిసలనే తెచ్చుకుంటారో, చెంచాగాళ్లని రప్పించుకుంటారో తేల్చుకోవాలని సవాల్ చేశారు. "కేసీఆర్ కాస్కో.. రాష్ట్రంలో మళ్లీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే. సవాల్ చేసి చెబుతున్నా.. ఇప్పుడున్న 119 సీట్లతోనే ఎన్నికలొస్తే 90 స్థానాలు, సీట్లు పెరిగితే 117 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుంది. 2034 వరకు ఇందిరమ్మ పాలన కొనసాగుతుంది. కేసీఆర్.. రాసి పెట్టుకో.. మీకు ఈ రాష్ట్రంలో భవిష్యత్ లేదు. ఇక చీకటే" అని స్పష్టం చేశారు. శనివారం నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. రూ.345 కోట్ల వ్యయంతో చేపట్టిన 12 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.32 కోట్ల వ్యయంతో నిర్మించిన 100 పడకల ప్రాంతీయ ఆస్పత్రిని ప్రారంభించారు. అనంతరం నకిరేకల్ మినీ స్టేడియంలో జరిగిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్ల, సిద్దిపేటల్లోనూ కాంగ్రెస్ గెలుస్తుందని చెప్పారు. ఈ నెలాఖరులో సిరిసిల్లలో, వచ్చే నెలలో సిద్దిపేటపై దండయాత్ర చేస్తామని.. కాంగ్రెస్ శ్రేణుల అండతో పార్టీ జెండా రెపరెపలాడిస్తామని చెప్పారు. విపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, లేకపోతే గౌరవంగా రాజీనామా చేసి తప్పుకోవాలని

➢ మిగతా 2వ పేజిలో..



## 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, ఛైర్మన్?**

హైదరాబాద్,సెప్టెంబర్ 5:సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు.సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్

➢ మిగతా 2వ పేజిలో..



## ఇరాన్‌కు చెందిన 3 చమురు నౌకలపై అమెరికా ప్రతీకార దాడులు

హైదరాబాద్,సెప్టెంబర్ 5: అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదిరాయి. అమెరికాకు చెందిన యుద్ధనౌకలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేయడానికి ప్రయత్నించడంతో, అమెరికా ప్రతీకారదాడులకు దిగింది. ఇరాన్ క్రూడ్ ఆయిల్ ట్యాంకర్లపై విరుచుకుపడింది. ఈ విషయాన్ని యుఎస్ సెంట్రల్ కమాండ్ (ఖూజజుచీజూవీ) అధికారికంగా ధ్రువీకరించింది.అమెరికా నావికాదళంపై దాడికి యత్నం: అమెరికాకు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, గైడెడ్-మిస్సైల్ డిస్ట్రాయర్‌లను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ క్షిపణులను ప్రయోగించింది. అయితే, అమెరికా నౌకలు ఈ దాడుల నుంచి సురక్షితంగా తప్పించుకున్నాయి. ఈ ఘటనలో ఏ ఒక్క అమెరికా

➢ మిగతా 2వ పేజిలో..

## కరీంనగర్ యువత కొదమసింహాలు

**బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



కరీంనగర్, సెప్టెంబరు 5 పోరాటాలు, ఉద్యమాల పురిటి గడ్డ కరీంనగర్ అని.. ఇక్కడి యువత కదన రంగంలో కొదమ సింహాలని.. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ మైదానంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో యువసమరభేరీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సాధనకు కరీంనగర్ నాంధి పలికిందని.. ఇక్కడి నుంచే కేసీఆర్ తన పోరాటాన్ని ప్రారంభించారన్నారు. ఢిల్లీ మెడలు వంచిన ఘనత కరీంనగర్‌ది అని కొనియాడారు. విద్యార్థులు, యువత భవిష్యత్తు కోసమే ఈ సమరభేరీ మోగిస్తున్నామన్నారు. దేశంలోనే యంగెస్ట్ రాష్ట్రం తెలంగాణ అని.. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజల

➢ మిగతా 2వ పేజిలో..



## ‘శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్’ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని ప్రశంసలు

➢ 2వ పేజిలో..

## 4 రాష్ట్రాల్లో జనగణన

**ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!**

న్యూఢిల్లీ,సెప్టెంబర్5 కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ (=+× – రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఆప్షన్ జనగణన అధికారిక ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు 15 రోజులు అంటే 2026 నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.సభ్యుల ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఒకరోజు ముందే అందించాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉభయ సభల సమావేశాలు ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం తరపున సమావేశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ–బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉంటాయి.

## 'శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్' శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని ప్రశంసలు

ఢిల్లీ, సెప్టెంబర్ 5: దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థల్లో ఒకటైన ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన 'శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్' (ా=జజ) శతాబ్ది ఉత్సవాలకు ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 5 (ఉపాధ్యాయుల దినోత్సవం) సాయంత్రం 7 గంటలకు జరిగిన ఈ వేడుకలకు ముందు ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ش) వేదికగా కళాశాల అందించిన సేవలను ప్రశంసించారు.వ్యాపారం, ప్రజాజీవితం, సామాజిక రంగాలలో తరతరాల నాయకులను తీర్చిదిద్దడంలో ఎస్ఆర్‌సీసీ ఎంతో విశిష్టమైన ముద్ర వేసిందని, విద్యా ప్రతిభ, సంస్థాగత నిర్మాణంలో ఈ కళాశాల ప్రత్యేక గుర్తింపు సాధించిందని ప్రధాని కొనియాడారు.

### జెన్ జీ విద్యార్థులతో ముఖాముఖి

ఉపాధ్యాయుల దినోత్సవం నాడే ఈ శతాబ్ది వేడుకలు జరగడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ కళాశాలకు చెందిన 'జెన్ జీ' (+వఖ్గ) విద్యార్థులతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు. యువత తమ ఆలోచనలు, ఆకాంక్షలు, భవిష్యత్ లక్ష్యాలను దేశ ప్రధానితో నేరుగా పంచుకునేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలిచింది. ఈ వేడుకలకు హాజరుకావడానికి ప్రధాని మోదీ ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించి కాలేజ్ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ జర్నీలో మెట్రో రైలులోని చిన్నారులు, మహిళలతో మోదీ ముచ్చటించారు.

### శతాబ్దాల విద్యా వారసత్వం

కామర్స్, ఎకనామిక్స్, మేనేజ్‌మెంట్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా ఉన్న ఎస్ఆర్ సీసీని 1926లో ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత సర్ శ్రీరామ్ స్థాపించారు. గడిచిన వంద సంవత్సరాల్లో ఈ కళాశాల ఎందరో మేధావులను, పరిపాలనాధికారులను, పారిశ్రామికవేత్తలను, విధాన నిర్ణేతలను దేశానికి అందించింది.

## ఇరాన్‌కు చెందిన 3 చమురు నౌకలపై అమెరికా ప్రతీకార దాడులు

సైనికుడికీ గాయాలు కాలేదని సెంట్రల్ కమాండ్ తెలిపింది. 3 ట్యాంకర్లపై అమెరికా ప్రతిదాడి: ఇరాన్ చర్యకు ప్రతిస్పందనగా ఖర్గ్ ఐలాండ్, జాస్క్ సమీపంలో ×=+జకి చెందిన వీ/ర డౌనీ (వీ/ర ఖశీషఅఎ), వీ/ర స్టార్క్ 1 (వీ/ర ఏ్ఖుతీఏ 1) అనే రెండు క్రూడ్ ఆయిల్ ట్యాంకర్లను అమెరికా బలగాలు పూర్తిగా ధ్వంసం చేశాయి. వీటితో పాటు ఒమన్ గల్ఫ్‌లో ఖాళీగా ఉన్న మరొక ఆయిల్ ట్యాంకర్ మీద కూడా దాడి చేశాయి. షాడో నెట్‌వర్క్‌కు దెబ్బ: ఈ మూడు ట్యాంకర్లు ×=+జ, దాని అనుబంధ తీవ్రవాద గ్రూపులకు నిధులు సమకూర్చే బిలియన్ డాలర్ల అక్రమ 'షాడో నెట్‌వర్క్'లో భాగమని అమెరికా అధికారులు వెల్లడించారు.

### అమెరికా హెచ్చరిక

యుఎస్ సెంట్రల్ కమాండ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ ఇరాన్‌ను తీవ్రంగా హెచ్చరించారు. 'మా రెండు నౌకలపై మీరు దాడికి తెగబడితే, మేము మీ మూడు ట్యాంకర్లను ధ్వంసం చేసి అంతకంటే తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాం అనే సందేశం ×=+జకి స్పష్టంగా వెళ్ళాలి. అమెరికా బలగాలను రక్షించుకోవడానికి, అవసరమైతే ఇరాన్ ఆయిల్ రవాణా నౌకాదళాన్ని పూర్తిగా నాశనం చేయడానికి మేం వెనుకాడబోం' అని కూపర్ స్పష్టం చేశారు.

### ఇరాన్ స్పందన

ఖర్గ్ ద్వీపం సమీపంలో తమ ట్యాంకర్‌పై దాడి జరిగినట్లు ఇరాన్ స్థానిక వార్తా సంస్థ 'తస్నిమ్' పేర్కొంది. అయితే, సిబ్బందిని సురక్షితంగా ఖాళీ చేయించామని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని నివేదించింది.ఓపెక్ (ూూజుజ) కూటమిలో మూడో అతిపెద్ద చమురు ఉత్పత్తిదారు అయిన ఇరాన్‌కు ఖర్గ్ ఐలాండ్ అత్యంత కీలకమైనది. యుద్ధం మొదలవ్వడానికి ముందు ఇరాన్ తన క్రూడ్ ఆయిల్ ఎగుమతుల్లో దాదాపు 90 శాతాన్ని ఈ ఐలాండ్ ద్వారానే నిర్వహిస్తూ వచ్చింది. హెలికాప్టర్ వద్దకు తరలించి వైద్య సిబ్బంది ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

# సిరిసిల్ల, సిద్దిపేటపై దండయాత్ర

సీఎం రేవంత్ స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, వెయ్యి రోజుల తమ ప్రజాప్రభుత్వ పాలనపై అసెంబ్లీలో చర్చించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. "1000 రోజుల ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరోజైనా సభకు రాలేదు. కానీ రూ.22,24,40,000 జీతభత్యాలు, ఉండటానికి ఇల్లు, తిరగడానికి కారు ప్రభుత్వం నుంచి తీసుకుని ఫాంహచి?సకు వెళ్లిపోయారు. ప్రజల చెమట, రక్తంతో కట్టిన పన్నుల డబ్బును దొబ్బితింటున్న ఈ నాయకుడిని డిస్మిస్ చేయాలా, వద్దా.. ప్రజలు ఆలోచించాలి" అని రేవంత్ వ్యాఖ్యానించారు. అధికారులు 365 రోజులు పనిచేయకపోతే తీసేస్తారని, వెయ్యిరోజులు పనిచేయని నాయకుడినిఏం చేయాలని ప్రశ్నించారు.

### ఆడబిడ్డను గెంటేయడం సంస్కారమా?

రేవంత్‌రెడ్డికి చదువురాదని, సంస్కారం లేదని బావ, బావమరుదులు మాట్లాడుతున్నారని.. ఇంటి ఆడబిడ్డకు ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఇంట్లోంచి మెడపట్టి గెంటేయడమే సంస్కారమా? అని నిలదీశారు. "రాఖీ పండుగ రోజు సీతక్క, సురేఖ అక్క నా ఇంటికి వస్తే సంప్రదాయం ప్రకారం రాఖీ కట్టించుకుని గౌరవించిన సంస్కారం నాది. దోచుకున్న రూ.లక్ష కోట్లలో రూ.పదివేల కోట్లయినా సొంత చెల్లెకు ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో రాఖీనాడు ఊళ్లోలేకుండా పారిపోయినవాడిది ఏం సంస్కారం? కొడుకు గంజాయి తాగివచ్చి సొంత చెల్లెలిని ఇంట్లోంచి వెళ్లగొడితే.. కొడుకు దవడలు పగలగొట్టి దారిలో పెట్టాల్సిన తండ్రి, తనను, భార్యని ఎక్కడ కొడతాడోననే భయంతో ఫాంహౌస్‌కు పారిపోయాడు. అలాంటి వ్యక్తి పాలన మళ్లీ ఈ రాష్ట్రానికి కావాలా?" అని రేవంత్ ప్రశ్నించారు. పామును తోక తొక్కి వదిలేయవద్దని కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతూనే ఉన్నారని.. కానీ తానే ఉపేక్షించానని చెప్పారు.

### మా పాలనను పోల్చిచూసుకోండి..

వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ పాలనను, పదేళ్ల బీఆర్ఎస్ పాలనను విజ్ఞులైన ప్రజలు పోల్చుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. 2014లో బీఆర్ఎస్ రూ.లక్ష రుణమాఫీ చేస్తామని, ఇచ్చిన డబ్బులు వడ్డీలకే సరిపోలేదని గుర్తు చేశారు. తమ ప్రజాప్రభుత్వం వచ్చాక 25,35,000 మంది రైతులకు రూ.80,617 కోట్ల రుణాలను మాఫీ చేశామని చెప్పారు. దీనిపై ఎక్కడైనా చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేశారు. రైతుభరోసా కింద రూ.36 వేల కోట్ల నగదు బదిలీ చేశామని, సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, ఉచిత విద్యుత్‌కు ఏటా రూ.15వేల కోట్లు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీలో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇందుకోసం ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.11వేల కోట్లు చెల్లించామని చెప్పారు. 2034 నాటికి రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాగా, నకిరేకల్‌లో అద్భుతంగా సభ నిర్వహించారని ఎమ్మెల్యే వీరేశంను సీఎం రేవంత్ అభినందించారు.

### మా పథకాల లబ్ధిదారుల్లో బీఆర్ఎస్ నేతలూ ఉన్నారు

తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 1.06 లక్షల కొత్త రేషన్‌కార్డులు ఇచ్చామని, మొత్తం 3.48 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు పొందినవారిలో, 3.48 కోట్ల మంది రేషన్ లబ్ధిదారుల్లో బీఆర్ఎస్ నాయకులు, సానుభూతిపరులు కూడా ఉన్నారని.. వారికి సన్నబియ్యం, రేషన్‌కార్డులు ఇవ్వకుండా తామేమీ ఆపలేదని స్పష్టం చేశారు. రైతులకిచ్చిన రూ.90 వేల కోట్లలో బీఆర్ఎస్ వారి నుంచి కొన్న ధాన్యం కూడా ఉందని చెప్పారు. రూ.36 వేల కోట్ల రైతు భరోసా పొందినవారిలోనూ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని.. వారెవరూ ఈ పథకం తమకొద్దని డబ్బులు వదిలేయలేదని గుర్తుచేశారు.

### సీఎం సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

సీఎం రేవంత్‌తో పలు సందర్భాల్లో విభేదించడమే కాకుండా, సీఎం జిల్లాల పర్యటనలకు దూరంగా ఉన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. నకిరేకల్ సభలో పాల్గొన్నారు. సీఎం, మంత్రుల కంటే ముందే వచ్చిన రాజగోపాల్‌రెడ్డి.. సీఎం, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌తో అభివృద్ధి కార్యక్రమాల్లో, సభలో పాల్గొన్నారు. సభావేదికపై సీఎంకి శాలువాకప్పి సన్మానించారు. నకిరేకల్‌లో ఆస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి.. సభకు హాజరుకాకుండా హైదరాబాద్ వెళ్లారు.

### ప్రతి నాయకుడికీ, కార్యకర్తకు గుర్తింపు: ఉత్తమ్

బీఆర్ఎస్ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొని నిలబడిన, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును 2028 జూన్‌లోగా పూర్తిచేస్తామన్నారు.

### పేదల అభ్యున్నతి మా ధ్యేయం: మహేశ్‌గౌడ్

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కుటుంబ ప్రభుత్వం కొనసాగిందని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రభుత్వం కొనసాగుతోందని పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ అన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సర్వాయి పాపన్న, జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేశారని చెప్పారు. గత పాలనలో గద్దర్‌ను గేటు వద్ద నిలబెట్టి అవమానించారని, ఈ ప్రభుత్వం ఆయన పేరుతో పురస్కారాలిచ్చి గౌరవిస్తోందని తెలిపారు.

## 11 రోజుల తర్వాత సజీవంగా మరో ఇద్దరు

హెలికాప్టర్ వద్దకు తరలించి వైద్య సిబ్బంది ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇదే సమయంలో నువాకోట్ పట్టణంలో.., ధ్వంసమైన ఒక ఇంటి నుంచి చండికా శ్రేష్ఠ అనే 64ఏళ్ల వృద్ధురాలిని సహాయ సిబ్బంది ప్రాణాలతో బయటకు తీశారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను హెలికాప్టర్‌లో కాఠ్‌మాండ్ తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న వృద్ధురాలిని దుప్పటిలో చుట్టి ఇంటి నుంచి బయటకు మోసుకెళ్తున్న దృశ్యాలను నేపాల్ సైన్యం సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఇప్పటికే శుక్రవారం త్రిశూలీ–3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగం నుంచి ఇద్దరు నేపాలీలను సజీవంగా బయటకు వచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన మృతదేహాలు ఎక్కువగా నీటిలో ఎక్కువకాలం ఉండటం, బురద, శిథిలాల కింద చిక్కుకోవడంతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా లభించకపోవడంతో మృతుల గుర్తింపు అధికారులకు పెద్ద సవాలుగా మారింది. ఇప్పటివరకు అవసరమైన ప్రక్రియలు, డీఎన్ఏ నమూనాల సేకరణ పూర్తయ్యాక 1,030 మృతదేహాలను తాత్కాలికంగా ఖననం చేశారు. అయితే గుర్తింపు పూర్తైన 96 మృతదేహాలను మాత్రమే కుటుంబాలకు అప్పగించారు. మృతుల గుర్తింపులో డీఎన్ఏ పరీక్షలు కీలకంగా మారాయి. ఇందుకోసం మృతదేహాల నుంచి సేకరించిన నమూనాలను కుటుంబ సభ్యుల జీవ నమూనాలతో సరిపోల్చాల్సి ఉంటుంది. నువాకోట్‌లోని తాత్కాలిక ఫీల్డ్ ఆసుపత్రిలో డీఎన్ఏ నమూనాల సేకరణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. నేపాల్ సైన్యం సుమారు 20 హెలికాప్టర్లను సహాయక చర్యలకు వినియోగిస్తోంది. నువాకోట్, రసువా జిల్లాల్లో గాలింపు, రక్షణ, సహాయక సామగ్రి పంపిణీ నిరంతరం కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణం, ప్రమాదకరమైన పర్వత ప్రాంతాలు, వరదలకు దెబ్బతిన్న హెలిప్యాడ్‌ల కొరత ఉన్నప్పటికీ హెలికాప్టర్లు సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయి. నువాకోట్‌లో ఉప్పొంగిన టాడీ నదిపై తాత్కాలిక తాడు వంతెన నిర్మించేందుకు సైనిక ఇంజినీరింగ్ బృందాలు పనిచేస్తున్నాయి. రహదారి సంబంధాలు తెగిపోయిన ప్రాంతాలకు భూసంబంధిత రవాణాను పునరుద్ధరించడమే లక్ష్యంగా ఈ పనులు సాగుతున్నాయి. ఈ విపత్తులో ఇప్పటివరకు 1,344 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో దాదాపు 5 వేల మంది ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. గల్లంతైన వారిలో కనీసం 589 మంది విదేశీయులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా ప్రజలను రక్షించారు. నేపాల్‌లోని ఎనిమిది జిల్లాల్లో మృతదేహాలు లభ్యమయ్యాయి. చిత్వాన్‌లో అత్యధికంగా 360 మృతదేహాలు లభించగా, పశ్చిమ నావల్‌పరాసీలో 230, తూర్పు నావల్‌పరాసీలో 222 మృతదేహాలు వెలికితీశారు. మిగిలినవి నువాకోట్, రసువా, గోర్ఖా, ధాదింగ్, తనహున్ జిల్లాల్లో లభించాయి.

## కరీంనగర్ యువత కొదమసింహాలు

ఆకాంక్షలు, ఆశయాలు నెరవేరాయని చెప్పారు. ఇంకా కొన్నింటి సాధన దిశగా అడుగేస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిందన్నారు. కాంగ్రెస్ సర్కారు హయంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రోడ్లెక్కి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల వేదనలు వర్ణనాతీతమన్నారు. వీరి పోరాటాలకు అన్ని వేళలా బీఆర్ఎస్ అండగా నిలబడుతుందన్నారు. విద్యార్థుల విద్య, సంక్షేమం, సాంకేతికత విషయంలో తమ ప్రభుత్వం బాగా పనిచేసిందన్నారు. కరీంనగర్‌లో స్థానికులకు ఉపాధి అవకాశాల్ని కల్పించాలని ఐటీ టవర్‌ను నిర్మించామన్నారు. ఇక్కడ ఐటీ టవర్ ఉన్నా.. దానిని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఒక్కసారి కూడా ఉమ్మడి జిల్లాకు చెందిన ఐటీ మంత్రి అక్కడికి వెళ్లి ఐటీ టవర్‌ను పరిశీలించలేదన్నారు. ఉద్యోగ కల్పన, సంస్థల స్థాపన విషయంలో చొరవ తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం యువతను మోసగిస్తున్నాయని, అందుకే గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటాలు చేసేందుకు యువత సిద్ధమవ్వాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## కేబినెట్ మార్పు చేర్పులకు కసరత్తు!?

తుది అనుమతి లభించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగియగానే ఈ విస్తరణ ప్రక్రియను పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ పరిణామం కేవలం పదవుల పెంపకానికే పరిమితం కాకుండా, పార్టీపై , పాలనపై సీఎం తన పట్టును మరింత బిగించే ప్రక్రియగా కనిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో సాంకేతికంగా ఖాళీలు ఏర్పడగా, కొండా సురేఖ బర్తరఫ్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రాతినిధ్యంతో పాటు బీసీ మహిళా స్థానం ఖాళీ అయింది. అంటే ప్రస్తుతం మూడు ఖాళీలు ఉన్నాయి. దీంతో పాటు చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఉమ్మడి నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రాతినిధ్యాన్ని కల్పించడం సీఎం రేవంత్ ముందున్న ప్రధాన లక్ష్యం. మూడేసి ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, పనితీరు సరిగ్గా లేని కొంతమంది మంత్రుల శాఖలను మార్చడం లేదా వారి స్థానంలో నూతన ముఖాలకు అవకాశం కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రణాళిక సిద్ధమైంది. కొండా సురేఖను తప్పించిన వెంటనే, నష్ట నివారణ చర్యల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ముగ్గురు కీలక బీసీ మహిళా నేతలకు ఉన్నతమైన నామినేటెడ్ పదవులను కట్టబెట్టడం ద్వారా తన సామాజిక వ్యూహాన్ని చాటుకున్నారు. కేబినెట్ హోదా కలిగిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మి , మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద , కుడా ఛైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి లను నియమించడం ద్వారా బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేశామనే సంకేతాన్ని పంపించారు. ఇదే సూత్రాన్ని రాబోయే కేబినెట్ భర్తీలోనూ పాటిస్తూ ఒక బీసీ మహిళకు మంత్రిపీఠం దక్కేలా రేవంత్ ప్రణాళికలు రచిస్తున్నారు. మరోవైపు, పాత కాంగ్రెస్ నేతలు , కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతల మధ్య సమన్వయం పాటించడం ఈ కేబినెట్ విస్తరణలో రేవంత్ రెడ్డికి ఎదురుకానున్న పెద్ద పరీక్ష. పార్టీ కోసం మొదటి నుంచీ కష్టపడిన సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారు. అధిష్టానంతో ఉన్న సత్సంబంధాలను ఉపయోగిస్తూ దిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నారు. అయితే, మంత్రివర్గంలో కేవలం రాజకీయ సమీకరణాలే కాకుండా, రాబోయే స్థానిక సంస్థలు మరియు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ఉపయోగపడే డైనమిక్ నాయకులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. గస్ క్యాడర్‌పై తన అజమాయిషీని రేవంత్ రెడ్డి మరోసారి నిరూపించుకోనున్నారు.

### 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్...

పాటు, హైదరాబాద్‌కు గ్లోబల్ ఏఐ రంగంలో మరింత కీలక స్థానం దక్కనుంది. పీటీఐ కథనం ప్రకారం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ హైదరాబాద్‌లో 264 ఎకరాల భూమిని దక్కించుకున్నట్లు శనివారం ప్రకటించింది. ఇక్కడ భారీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు.

ఈ డేటా సెంటర్ సామర్థ్యం గరిష్ఠంగా 1 గిగావాట్ (జీడబ్ల్యూ) వరకు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు ఉపయోగించుకునేలా దీన్ని ప్రత్యేకంగా రూపొందించనున్నారు. అధిక సామర్థ్యం ఉన్న కంప్యూటింగ్ సిస్టమ్స్‌ను నిర్వహించేందుకు లిక్విడ్–కూల్డ్ టెక్నాలజీతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ ప్రాంతంలో నేరుగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు వస్తాయని హైపర్‌వాల్ట్ తెలిపింది. ఈ మౌలిక సదుపాయాలను నిర్మించి నిర్వహించేందుకు హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. కస్టమర్ల అవసరాలు, టెక్నాలజీలో వచ్చే మార్పులను బట్టి ఈ ప్రాజెక్ట్‌ను దశలవారీగా చేపట్టనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రానికి, దేశానికి "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఏఐకి అవసరమైన మౌలిక సదుపాయాలపై హైదరాబాద్ దృష్టి పెడుతోందని చెప్పారు. "ఈ దశాబ్దం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ది. ఏఐ మోడల్స్, వాటిని నడిపించే కంప్యూటింగ్ సామర్థ్యం వేగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలుగా మారుతున్నాయి.

# కార్మికుల జోలికొస్తే ఊరుకునేది లేదు





- సింగరేణిలో సస్పెన్షన్లు, ఛార్జ్‌షీట్లు రద్దు చేయాలి
- టీబీజీకేఎస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన హోరు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరిక

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే-2, 2ఏ గనుల వద్ద ధర్నా నిర్వహించారు. వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్లకార్డులతో నిరసన తెలిపారు.కార్మికులపై జారీ చేసిన ఛార్జ్‌షీట్లు, సస్పెన్షన్లు, తొలగింపు ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి రికార్డుల్లో పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, కారుణ్య నియామకాలు, ఆధారిత ఉద్యోగాల భర్తీని పునరుద్ధరించాలని కోరారు. ఖాళీల ఆధారంగా అర్హులైన కార్మికులకు పదోన్నతులు కల్పించాలని, 60 ఏళ్లు దాటిన కార్మికులకు బకాయిలతో పింఛన్లు మంజూరు చేయడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య మండళ్లను నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలాలు, 100 శాతం అనారోగ్య ఉద్యోగాలు, ఆదాయపు పన్ను మినహాయింపు వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మిక కుటుంబాలకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించడంతో పాటు, వైద్య కళాశాలల్లో కార్మికుల పిల్లలకు ఐదు శాతం కోటా కల్పించామని చందర్ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలు కల్పించకపోగా, కార్మికులపై వేధింపులకు పాల్పడుతూ సస్పెన్షన్లు, ఛార్జ్‌షీట్ల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.కార్మికుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని, కార్మికుల జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని చందర్ హెచ్చరించారు. సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాదాసి రామ్మూర్తి, నూనె కొమరయ్య, ఉప్పులేటి తిరుపతి, మీస రాజు, దూత శేషగిరి, మేకల సమ్మయ్య, మూల విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 22 ఏ జీవో వ్యతిరేక మహాదీక్షకు తరలిన రామగుండం బిజెపి శ్రేణులు



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: 22--ఏ జీవో నిబంధనల కారణంగా భూముల హక్కులు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన మహా దీక్షకు రామగుండం నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 22--ఏ జీవోతో భూములపై హక్కులు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని అన్నారు. రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తడగొండ నర్సయ్య, ఎల్తూరి సరిత, గుండబోయిన భూమయ్య, బోడకుంటి సుభాష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టుదల, కృషితో ఏదైనా సాధించవచ్చు... సంధ్య కు బిజెపి సంధ్యారాణి అభినందనలు



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం తబిత ఆశ్రమంలో చిన్నతనం నుంచి పెరిగి, ఇటీవల విడుదలైన నీట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడిసిన్ సీటు సాధించిన వాన రాశి సంధ్యా విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అన్నారు.సంధ్య కుటుంబ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, తల్లిదండ్రుల అండ లేకపోయినా తబిత ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ కన్న తల్లిదండ్రుల్లా అండగా నిలిచి, విద్యతో పాటు అవసరమైన ప్రోత్సాహం అందించారని తెలిపారు. ఆశ్రమంలో ఉంటూ ప్రాథమిక విద్యను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, ఇంటర్మీడియట్ విద్యను కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పూర్తి చేసిన సంధ్య పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసంతో తన లక్ష్యాన్ని సాధించిందని పేర్కొన్నారు.అన్ని సౌకర్యాలు, ఆర్థిక స్థోమత ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారని, అయితే ఎన్నో పరిమితులు ఉన్నప్పటికీ సంధ్య వైద్య విద్యలో సీటు సాధించడం ఆదర్శప్రాయమని కందుల సంధ్యారాణి అన్నారు. పరిస్థితులు విజయాన్ని నిర్ణయించవని, పట్టుదల, కృషి భవిష్యత్తును నిర్ణయిస్తాయని సంధ్య తన విజయంతో నిరూపించిందని తెలిపారు.సంధ్యను ప్రోత్సహించిన తబిత ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్‌ను అభినందిస్తూ, ఆశ్రమంలోని ప్రతి విద్యార్థికి మరిన్ని అవకాశాలు లభించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సంధ్యను శాలువాతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలువేరు కుమార్, వంశీ, సింగారం శ్రీకాంత్, అనగంటి యశ్వంత్, దుర్గా జ్ఞానేశ్వర్, బోనగిరి వీరయ్య, దుర్గా గంగు, అనగంటి సుమంత్, సాగర్ సుశాంత్, సునాని లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## మాచనపెల్లి గ్రామంలో 10 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ

- పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:

మండలంలోని మాచినపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగ గ్రామంలో 10 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను సర్పంచ్ విజయకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. పేదల సొంటింటికలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, రానున్న రోజుల్లో కూడా గ్రామంలో నిరుపేదలుగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్రావు, వేల్పుల ప్రశాంత్, గుర్రపు సంపత్ రెడ్డి, ముష్కి సదానందం, ఇటుకల సదానందం, వేల్పుల గణేష్, రంజిత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాసిఫికేషన్ పథకం... దరఖాస్తు చేసుకున్న ఎన్టిపిసి.. సింగరేణి ఇకనైనా వేగం పెంచాలి!

- ఆర్ఎఫ్‌సీఎల్‌కూ కొత్త అవకాశంపై పరిశీలన అవసరం

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: దేశీయ బొగ్గును గ్యాస్‌గా మార్చి ఎరువులు, రసాయనాలు, ఇంధనాలు తదితర ఉత్పత్తుల తయారీకి ఉపయోగించే బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం భారీగా ప్రోత్సాహం అందిస్తున్న నేపథ్యంలో తెలంగాణకు చెందిన సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ అవకాశాన్ని ఏమాత్రం ఆలస్యం చేయకుండా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రూ.37,500 కోట్లతో కేంద్రం ప్రకటించిన పథకానికి ఇప్పటికే తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (టీఎఫ్ఎల్), ఎన్టీపీసీ దరఖాస్తు చేసుకున్నట్లు తాజాగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నందున ఇప్పుడే ఈ పథకానికి స్పందన లేదని చెప్పడం సరికాదని కేంద్రం పేర్కొంది. ఎన్టిపిసి ఆధ్వర్యంలో 8 బొగ్గు గల నడుస్తున్నాయి.దేశంలో 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫికేషన్ చేయాలన్న లక్ష్యంతో కేంద్రం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. కొత్త ఉపరితల బొగ్గు లేదా లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులకు యంత్ర పరికరాల వ్యయంలో 20 శాతం వరకు ప్రోత్సాహకం అందించే అవకాశం ఉంది. ఒక్కో ప్రాజెక్టుకు గరిష్ఠంగా రూ.5 వేల కోట్ల పరిమితి ఉండగా, యూరియా సహా పలు ఉత్పత్తులను ఈ పథకం పరిధిలోకి తీసుకొచ్చారు. కనీసం 0.5 మిలియన్ టన్నుల స్వచ్ఛమైన సింగ్యాస్ ఉత్పత్తి సామర్థ్యం ఉండే కొత్త ప్రాజెక్టులు అర్హత పొందే విధంగా నిబంధనలు రూపొందించారు.ఇలాంటి కీలక సమయంలో బొగ్గు నిల్వలు, గనుల విస్తీర్ణం, బొగ్గు ఆధారిత పరిశ్రమల సామర్థ్యం ఉన్న సింగరేణి మాత్రం ఈ అవకాశాన్ని మరింత వేగంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా గని ప్రాంతాలకు సమీపంలోనే గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు కేంద్ర పథకం ప్రోత్సహిస్తోంది. దీంతో సింగరేణి బొగ్గును కేవలం విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా సింగ్యాస్, రసాయనాలు, ఎరువులు వంటి అధిక విలువ కలిగిన ఉత్పత్తుల తయారీకి వినియోగించే అవకాశం ఉంటుంది.మరోవైపు రామగుండంలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) కూడా ఈ అవకాశాన్ని పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఆర్ఎఫ్‌సీఎల్ సహజ వాయువు ఆధారంగా అమ్మోనియా, యూరియా ఉత్పత్తి చేసే కర్మాగారంగా పనిచేస్తోంది. సంస్థ రూపకల్పనలో రోజుకు 2,200 టన్నుల అమ్మోనియా, 3,850 టన్నుల యూరియా ఉత్పత్తి సామర్థ్యం ఉంది.అయితే తాల్చేర్‌లో ఏర్పాటు చేస్తున్న కర్మాగారం ఇందుకు భిన్నమైన నమూనాను అనుసరిస్తోంది. అక్కడ దేశీయ బొగ్గును గ్యాసిఫికేషన్ చేసి ఉత్పత్తి అయ్యే సింగ్యాస్ ఆధారంగా అమ్మోనియా, యూరియా తయారు చేయనున్నారు. సుమారు 1.26--1.27 మిలియన్ టన్నుల వార్షిక యూరియా ఉత్పత్తి లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది.ఇప్పటికే ఎన్టీపీసీ, తాల్చేర్ ఫెర్టిలైజర్స్ వంటి సంస్థలు ముందడుగు వేస్తున్న నేపథ్యంలో సింగరేణి మాత్రం ఆలస్యం చేస్తే మరోసారి అవకాశం చేజారే ప్రమాదం ఉంది. అందుకే సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలను పరిశీలించి, గడువు ముగిసేలోగా అర్హత ఉంటే దరఖాస్తు చేయడంపై నిర్ణయం తీసుకోవాలని స్థానికంగా డిమాండ్ వినిపిస్తోంది. అదే సమయంలో ఆర్ఎఫ్‌సీఎల్ కూడా తాల్చేర్ నమూనాను అధ్యయనం చేసి, రామగుండంలో బొగ్గు ఆధారిత గ్యాసిఫికేషన్ ద్వారా యూరియా ఉత్పత్తికి కొత్త ప్రాజెక్టు ఏర్పాటు చేసే అవకాశం ఉంటే కేంద్ర ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకునే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది.

## అక్షరం నేర్పే గురువులకు ఆత్మీయ సత్కారం

- ఉపాధ్యాయులను సత్కరించిన ఆంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: అంజయ్య నగర్ డివిజన్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ హాజరై పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు (మొమెంటోలు) అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ, “తల్లిదండ్రుల తర్వాత మన జీవితాన్ని తీర్చిదిద్దే గొప్ప వ్యక్తులు గురువులు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి నడవడికను విద్యార్థులకు నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తారు” అని అన్నారు.ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో సమయం పాఠశాలలోనే గడుపుతూ, విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఒక మంచి గురువు చెప్పే మాటలు, చూపించే మార్గం విద్యార్థి జీవితంపై జీవితాంతం ప్రభావం చూపుతాయని తెలిపారు. గొప్ప తత్వవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినమైన సెప్టెంబర్ 5వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. గురువును దైవంతో సమానంగా భావించే మన సంస్కృతిలో ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.“మనకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కోరుకునే గురువులను గౌరవించడం మన అదృష్టంగా భావించాలి. మన విజయంతో మన గురువులు గర్వపడేలా ప్రతి విద్యార్థి కష్టపడాలి” అని విద్యార్థులకు ఆంజనేయులు సాగర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలమని,సిద్దిక్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, నాయకులు సురేష్ సాగర్, రామకృష్ణ, ఉపాధ్యాయులు కే. రవీందర్,రజిని, రంగనాథం, మాధవి, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: విద్యారంగంలో 34 సంవత్సరాలుగా విశేష సేవలందిస్తూ, వేలాది మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన విశ్వ భారతి విద్యాసంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ హర్ష, జిల్లా విద్యాశాఖ అధికారి శారద చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు.విశ్వ భారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్, డ్రీమ్ క్రాఫ్ట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గత 34 సంవత్సరాలుగా విద్యా సేవలందిస్తున్న యాదగిరి గౌడ్, విద్యార్థుల అభ్యున్నతితో పాటు ప్రజా సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యమవుతున్నారు. ఆయన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల విద్యాసంస్థల వర్గాలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో నిర్మితమవుతుందనే నిజాన్ని నమ్మి 34 సంవత్సరాలుగా విద్యా సేవలో కొనసాగుతున్నానని తెలిపారు. ఎందరో మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం సంతోషంగా ఉందని, తన సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.అవార్డు అందుకున్న యాదగిరి గౌడ్‌ను తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడు కంది రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, స్థానిక కార్పొరేషన్ అధ్యక్షుడు ఆదర్ సందే సమ్మారావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రవి తదితరులు అభినందించారు. విశ్వ భారతి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిగౌడ్, సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థల ఆశాలత, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలం



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఆర్‌జీ--1 ఏరియా సెక్టార్--2 సింగరేణి ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను సీనియర్ పీఓ శ్రావణ్ కుమార్ శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం గొప్ప విషయమని శ్రావణ్ కుమార్ అన్నారు. సెక్టార్--2 పాఠశాల పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఏరియాకు గర్వకారణంగా నిలిచిందని, ఈ విజయం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని కొనియాడారు. విద్యా వ్యవస్థ బలోపేతమైతేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి ఉపయోగపడతారని, అందులో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు హేప్సిభా, శశికళతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 7 నుంచి ఆర్జీ వన్ సింగరేణి ఉద్యోగులకు క్రీడా పోటీలు



జ్యోతినగర్, ఎన్టీపీసీ: సింగరేణి రామగుండం ఆర్‌జీ--1 ఏరియాలో ఉద్యోగుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు సెప్టెంబర్ 7 నుంచి 20వ తేదీ వరకు విభాగాల వారీగా క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఉద్యోగుల్లో ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని పెంపొందించడమే లక్ష్యంగా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.సెప్టెంబర్ 7న వాలీబాల్, 8న బాల్ బ్యాడ్మింటన్, 9న బాస్కెట్‌బాల్, 10న కబడ్డీ, 11న లాన్ టెన్నిస్, 12న హాకీ పోటీలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 13న చెస్, పురుషులు, మహిళలకు షటిల్ బ్యాడ్మింటన్, బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు జరగనున్నాయి. సెప్టెంబర్ 20న సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్యారమ్, టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించనున్నారు.పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు నిర్ణీత తేదీ, సమయానికి హాజరు కావాలని అధికారులు సూచించారు. అన్ని గనులు, విభాగాల అధికారులు ఉద్యోగుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించి, అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించాలని అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు.

## ఇల్లందకుంట పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్:

మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో విద్యార్థులు ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయ దినోత్సవం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన పురస్కరించుకొని మన భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు తస్లీమ్ నస్మీన్ మాట్లాడుతూ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ లాగా మన పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు అందరూ చక్కగా విద్యను అభ్యసించి తల్లిదండ్రుల పట్ల ఉపాధ్యాయుల పట్ల క్రమశిక్షణతో మేలిగి మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఉపాధ్యాయులు వేణు మాట్లాడుతూ మైసూర్ విశ్వవిద్యాలయం నుండి కలకత్తా విశ్వవిద్యాలయం నాకు సర్వేపల్లి రాధాకృష్ణన్ బదిలీపై వెళ్తుండగా అప్పటి పరిస్థితులకు అనుగుణంగా అక్కడి ప్రొఫెసర్ విద్యార్థులు బండిని రప్పించి సర్వేపల్లి ని రైల్వే స్టేషన్ వరకు సాగనంపడానికి ప్రయత్నం చేశారని అప్పుడు విద్యార్థులు అది గమనించి గుర్రపు పండితునటువంటి గుర్రాలను తొలగించి విద్యార్థులే ఆ గుర్రపు బండిని స్వయంగా రైల్వే స్టేషన్ వరకు లాగి తీసుకపోవడం జరిగినదని అలాగే విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల గురు భావంతో క్రమశిక్షణతో మెలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్లీమ్ నజ్మీన్, ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, రాధిక రాణి, శైలజ, ఎం. ఐలయ్య, ఆర్. దేవేందర్, యు. లక్ష్మణాచారి, ఎం. స్రవంతి, డి. పరమేశ్వర్, వనిత, వినీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కోర్కల్ గ్రామ సర్పంచ్,వార్డు సభ్యులు..





- కడుపు నింపిన కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు..
- భారీఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిక,ఆహ్వానించిన హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్.
- 1000 రోజుల ప్రజాపాలనకు ఇదే నిదర్శనం..

కరీంనగర్/వీణవంక/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:

వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు కొనసాగుతుంది.శనివారం రోజున వీణవంక మండలం కోర్కల్ గ్రామ సర్పంచ్ రమ్యకృష్ణ-అనిల్,వార్డు సభ్యులు,కుల సంఘాల అధ్యక్షులు,వివిధ పార్టీలకు చెందిన 150 మంది నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.అనంతరం వారు మాట్లాడుతూ ఇసుక మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న మాకు సాండ్ టాక్స్ కల్పించి జీవనోపాధి కల్పించారని,కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరి వారు సంతోషంగా ఉన్నారని,ఆ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.గ్రామంలోని కొన్ని సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు.

**అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తా...ప్రణవ్..**

నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని వొడితల ప్రణవ్ అన్నారు.సంక్షేమం,అభివృద్ధి రెండు ప్రధానంగా ముందుకు వెళ్తున్నామని,అధికారంలోకి వచ్చి 1000 రోజులు అయిన సందర్భంగా పార్టీలో చేరడం శు భపరిణామమని అన్నారు.కోర్కల్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నిధులు,కేటాయించి అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల ప్రజాప్రతినిధులు,మండల అధ్యక్షుడు,మండల నాయకులు,మైనారిటీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల మాట వింటే జీవితానికి బంగారు బాట...





- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

విద్యార్థులు ఉపాధ్యాయుల మాటకు గౌరవం ఇస్తూ, వారి సూచనలు పాటించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. చెడు వ్యసనాలకు, ముఖ్యంగా గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీపీసీ టీటీఎస్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం సీఐ కృష్ణకుమార్, సైబర్ నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తల్లిదండ్రులే ప్రతి ఒక్కరి జీవితంలో తొలి గురువులని, వారి తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఏ స్థాయికి ఎదిగినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు. చదువు, వ్యక్తిగత జీవితం లేదా ఇతర అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే వాటిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పంచుకోవాలని తెలిపారు. సమస్యలను మనసులో దాచుకోకుండా వారితో మాట్లాడితే సరైన మార్గనిర్దేశం లభిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గంజాయి విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1908కు తెలియజేయాలని సూచించారు. సైబర్ మోసాల విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే అనుమానాస్పద లింకులను తెరవకూడదని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఒకసారి వినియోగించే సంకేత సంఖ్య వంటి వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు లేదా ఇతర ఆపద సమయాల్లో పోలీసుల సహాయం కోసం 112కు కాల్ చేయాలని విద్యార్థులకు వివరించారు. గతంలో అందుబాటులో ఉన్న 100 నంబర్ స్థానంలో ప్రస్తుతం 112 అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.విద్యార్థుల భద్రత కోసం పోలీసు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. ఏసీపీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు పాఠశాలల పరిసరాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ భద్రతా పరిస్థితులను పరిశీలిస్తున్నారని తెలిపారు. అయితే విద్యార్థులే తమ భద్రతకు తొలి రక్షకులని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.వినాయక చవితిని పురస్కరించుకుని తెలంగాణ సైబర్ భద్రతా విభాగం రూపొందించిన "వినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు" అవగాహన పోస్టర్‌ను కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డీసీపీ బి. రామ్‌రెడ్డి ఆవిష్కరించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినూత్న రీతిలో వివరిస్తూ ఈ పోస్టర్‌ను రూపొందించారు.కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, రామగుండం సీఐ కృష్ణకుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, బసంత్‌నగర్ ఎస్ఐ శ్రీధర్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. జయరాజ్, స్థానిక కార్పొరేటర్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందుతున్న హోం గార్డులకు ఆత్మీయ వీడ్కోలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీసు శాఖలో గత 35 సంవత్సరాలుగా హోం గార్డులుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న జె. రామయ్య (హోం గార్డు నంబర్: 256), మంచిర్యాల జిల్లా పరిధిలో,పి. సత్తయ్య (హోం గార్డు నంబర్: 249), గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా పరిధిలో సేవలందించిన సందర్భంగా ఇద్దరికీ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారికి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,హోం గార్డ్స్ ఆర్ఐ పెద్దన్న, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్,ఇన్‌స్పెక్టర్ ఎం.తిరుపతి, ప్రధాన కార్యదర్శి జె. అంజనేయులు, సంయుక్త కార్యదర్శి కె.ఓంకార్, సభ్యులు,హోం గార్డ్స్ ఇన్‌చార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకం.

- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి.



పెద్దపల్లి జిల్లా/సుల్తానాబాద్/సెప్టెంబరు 5, అక్షరం న్యూస్.

విద్యార్థుల భవిష్యత్తును తరగతి గదిలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను, విద్యార్థులచే వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఏ ఉద్యోగికి దక్కని గౌరవం కేవలం ఉపాధ్యాయునికే దక్కుతుందన్నారు. ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయుడు క్రమశిక్షణ, కష్టపడి, చదవడం, మంచి విలువలను నేర్పడం, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు, విద్యాబోధన చేస్తారని అన్నారు. గురువుల సేవలను గుర్తు చేసుకునే ప్రత్యేకమైన రోజున ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని ప్రదర్శించడంలో ముందుండాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెం పెంపొందించేలా పలు కార్యక్రమాలను నిర్వహించగా, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి అధ్యంతం ఆనంద ఉత్సవాల మధ్య ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థుల ప్రసంగాలు పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు ఆసక్తిగా సాగాయి, ఉపాధ్యాయులకు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హర్ష హై స్కూల్ లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



పెద్దపల్లి జిల్లా/ సుల్తానాబాద్/ సెప్టెంబర్ 5, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గ్రామంలోని హర స్కూల్ లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొని, గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త శంకరయ్య పాఠశాల కరస్పాండెంట్ ఉమాదేవి,పాఠశాల డైరెక్టర్ ఎస్. కె.ఇక్బాల్ సాధన కళాశాల ప్రిన్సిపాల్ వి.కిరణ్ తో పాటు అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం కేజీబీవీ విద్యార్థులకు ఎన్టీపీసీ అండ




జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: అంతర్గాం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు ఎన్టీపీసీ సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా రూ.10.5 లక్షల విలువైన 360 పరుపులు, దిండ్లు, దుప్పట్లు, మంచం వస్త్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు, పాఠశాలలో ఆహ్లాదకరమైన అభ్యసన వాతావరణాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఇంతకుముందు కూడా ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పాఠశాలకు 360 ద్వి అంతస్తుల మంచాలను అందించారు. తాజాగా పరుపులు, దిండ్లు, మంచం వస్త్రాలు, దుప్పట్ల పంపిణీతో విద్యార్థుల వసతి సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయి. విద్యా మౌలిక వసతుల బలోపేతానికి, విద్యార్థుల సంక్షేమానికి ఎన్టీపీసీ కొనసాగిస్తున్న నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.

కార్యక్రమంలో ఎన్టీపీసీ డీజీఎం (మానవ వనరులు) ప్రవీణ్ కె. చౌదరి, రమ్య జయరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక బాధ్యత బృందం సభ్యులు పాల్గొన్నారు.



# నాణ్యతలో రాజీ పడకుండా చిరకాలం ఉండేలా రోడ్లు నిర్మిస్తున్నాం...





- **మేయర్ మహంకాళి స్వామి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నాణ్యతలో రాజీ పడకుండా పకడ్బందీగా చిరకాలం ఉండేలా రోడ్లు నిర్మిస్తున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శనివారం 34 వ డివిజన్ కృష్ణా నగర్ లో ఎన్ టి సి సి - సి ఎస్ ఆర్ నిధులు రూ 40.00 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ స్వప్న ప్రియ భరత్ గౌడ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్ టి పీ సి -- సి ఎస్ ఆర్ నిధులు గతంలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళేవని , రాజ్ ఠాకూర్ ఎం ఎల్ ఎ అయిన తరువాత ఆయన చొరవ తీసుకొని ప్రభావిత ప్రాంతమైన రామగుండం లోనే ఖర్చు పెట్టేలా చూస్తున్నారని అన్నారు. ఆయన ఆదేశాలతో ఎన్ టి పి సి ప్రభావిత ప్రాంతలలో సి ఎస్ ఆర్ నిధులతో యు జి డి , రోడ్లు , నీటి సరఫరా పైప్ లైన్ పనులు , వీధి దీపాల ఏర్పాటు పనులు చేయిస్తున్నామని అన్నారు. రామగుండం నగరాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రతినిధులమంతా భాధ్యతాయుతంగా పని చేస్తున్నామని అన్నారు .మౌళిక వసతుల కల్పనకు సంబందించి ప్రజలు ఏ సమస్య దృష్టికి తీసుకువచ్చినా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గట్ల రమేష్ , నాయకులు ఆసిఫ్ పాషా , అభిషేక్ , గడ్డం శ్రీనివాస్ , విజయ్ , నగర పాలక సంస్థ ఎ ఇ మీర్ కాంట్రాక్టర్ లు కృపాకర్ రావు , శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాలుగా సాగులో ఉన్న పేద రైతులకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలి..

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్...




హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:-

దశాబ్దాలుగా భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేద రైతులకు తక్షణమే పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేసి సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని ముల్కనూర్ లోశనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి ఆస్తిపాస్తులు లేక తరతరాలుగా భూమినే నమ్ముకుని జీవిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద రైతులు గతంలో ప్రభుత్వాలు అధికారుల సూచనల మేరకు సీలింగ్, ఇనాం, పంచరాయి. పోరంబోకు, అటవీ, గుట్టలు, రాళ్లతో నిండిన భూములను ఎంతో శ్రమించి చదును చేసి సాగులోకి తెచ్చుకున్నారని తెలిపారు. 30-40 ఏళ్లుగా ఆయా భూములను సాగు చేసుకుంటున్నప్పటికీ కొందరి వద్ద ప్రభుత్వ ప్రొసీడింగ్స్ ఉన్నా పట్టాదారు పాస్‌పుస్తకాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే పాస్‌పుస్తకాలు ఇచ్చి మిగిలిన నిరుపేద రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. పాస్‌పుస్తకాలు లేకపోవడంతో రైతులకు బ్యాంకు రుణాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వ్యవసాయ ప్రోత్సాహకాలు అందడం లేదన్నారు. పేదలకు భూములు పంపిణీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, ప్రస్తుతం ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాలుగా సాగులో ఉన్న పేద రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు.ఇనాం, అటవీ, సీలింగ్, ప్రభుత్వ అసైన్డ్ భూములను దశాబ్దాలుగా సాగు చేస్తున్న అర్హులైన పేద రైతులకు నిబంధనల మేరకు పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేయాలని తద్వారా వారికి పంట రుణాలు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై శాసనసభలో ప్రత్యేక తీర్మానం చేసి అధికారికంగా ఆమోదించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే బాధిత రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తొందూరి ఎల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి కందే సుధాకర్, రాష్ట్ర నాయకులు సాతురి రాజమౌళి, మండల నాయకులు ఎర్ర కార్తీక్, గంగారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చాంద్ పాషాను కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



శేరిలింగంపల్లి అక్షరం న్యూస్ ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ని ఆర్యవైశ్య సంఘం కొండాపూర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం, డివిజన్ అభివృద్ధి, సమాజ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే నాయకత్వంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏవీఎస్ కొండాపూర్ సంఘం ప్రస్తుత అధ్యక్షులు ఉప్పుగండ్ల ఆనంద్ గుప్తా, గౌరవ అధ్యక్షులు కామిశెట్టి జగదీశ్వర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గంప సంతోష్ గుప్తా, ఉపాధ్యక్షులు మాగులూరి సత్య ప్రసాద్ గుప్తా పాల్గొన్నారు.

## సాయి ఎక్సలెంట్ స్కూల్లో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం/జూలూరుపాడు/సెప్టెంబర్05/అక్షరం న్యూస్: మండల కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు గల సాయి ఎక్సలెంట్ స్కూల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయి ఎక్సలెంట్ పాఠశాల కరెస్పాండెంట్ ఆరెబోయిన హుస్సేన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాంశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మద్దిశెట్టి శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల కరెస్పాండెంట్ ఆరెబోయిన హుస్సేన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన పుట్టినరోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అదేవిధంగా రాంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాధాకృష్ణన్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సమయంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన విధానం ఉపాధ్యాయ వృత్తికి చాలా అవసరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులు రకరకాల ఇబ్బందులను ఎదుర్కొంటూ విద్యా బోధనలు సాగించాల్సి వస్తుందన్నారు. అనంతరం మద్దిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్లో ప్రతీ సంవత్సరం నవోదయ, ఏకలవ్య, సైనిక్, గురుకులాల్లో సీట్లు సాధించడం చాలా సంతోషమన్నారు. ఈ ఏడాది పాఠశాలలో డిజిటల్ క్లాసెస్ ఏర్పాటు చేసి పట్టణ స్థాయి విద్య అందిస్తున్న సాయి ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు అందరూ కూడా సమిష్టిగా కృషి చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం స్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విద్యార్థులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జక్కుల శివ కుమారి, ఆరెబోయిన నాగలక్ష్మి, ఉపాధ్యాయులు సత్యవతి, నబీన, అనిత, ఉదయభాను, ప్రశాంతి, అనిత, రమేష్,అరుణ, కళ్యాణి, పావని, భార్గవి, స్వాతి, రుచిత, శిరీష, కృష్ణవేణి, జమున, యామిని, మమత, సునీత, రజిత, రమేష్, దుర్గ, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా గురుపూజోత్సవం

- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పూర్వ ఆచార్యులకు ఘన సన్మానం



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:

శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో గురుపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ ఆచార్యులు శ్రీ తేలు రాజమౌళి, మంతెన శ్రీమన్నారాయణ, బుర్ర శివయ్య లను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు నాతాడి మంజుల, చిట్టిమల్ల మాధవి తమ గురువులకు పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు ఆవల రాజారెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ తదితరులు పాల్గొని గురువుల సేవలను కొనియాడారు.గురువులే విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులని, వారి త్యాగాన్ని ఎప్పటికీ మరువలేమని వక్తలు పేర్కొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం దేశానికి ఆదర్శం
- చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన వ్యక్తి సర్వేపల్లి రాధా కృష్ణన్
- జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్వానించిన కుమార్ కి, ఉపాధ్యాయులకు, విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గురువుకు వందనం, జ్ఞానానికి అభివందనం. జీవితంలో మనకు దారి చూపిన ప్రతి గురువును స్మరించుకునే రోజు ఇది. అక్షరాలు నేర్పిన మొదటి గురువు నుంచి జీవిత విలువలు నేర్పిన ప్రతి ఉపాధ్యాయుడి వరకు వారి కృషి మన ఎదుగుదలలో చెరగని ముద్ర వేస్తుంది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది. పేదరికం ఆయనకు అడ్డంకి కాలేదు, అవకాశాల కొరత లక్ష్యాన్ని ఆపలేదు. నిరంతర అధ్యయనం, జ్ఞాన పిపాస, పట్టుదల ఆయనను దేశ అత్యున్నత పదవికి చేర్చాయి. అందుకే సెప్టెంబర్ ఐదు కేవలం ఒక వేడుక కాదు, గురువు విలువను గుర్తుచేసుకునే రోజు. జ్ఞానాన్ని పంచే ప్రతి గురువుకూ మనస్ఫూర్తిగా వందనం, అభివందనం అని అన్నారు.అనంతరం గురువులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకుని గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుమార్, జాతీయ సేవా పథకం అధికారులు తిరుపతి, జ్యోత్స్నాదేవకి, అధ్యాపకులు విశ్వనాథ్ రెడ్డి, ప్రభాకర్, మహేష్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గార్డియన్ పాఠశాల ఉపాధ్యాయులకు సీఐ చేతుల మీదుగా ఘన సన్మానం

- తల్లి తండ్రి తర్వాత స్థానం ఉపాధ్యాయులది
- ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది
- పిల్లలంతా ఉపాధ్యాయులు చెప్పినట్లు విని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.
- జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్ సందేశం



కరీంనగర్ /జమ్మికుంట/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్: డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొత్తపల్లిలోని గార్డియన్ స్కూల్ నందు ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ హాజరై ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని వృత్తులను సృష్టించే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఉపాధ్యాయులు ప్రపంచానికి మార్గదర్శకులుగా ఉంటారని పిల్లలంతా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సమాజంలో పేరు ప్రతిష్టలు పొందాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయ బృందాన్ని శాలువా, పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్ రహమాన్, సీనియర్ పాత్రికేయులు నసిరుద్దీన్, యూసుఫ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మహమ్మద్ షమీని ధీటుగా ఎదుర్కొంటాం

సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ వెల్లడి

దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్ కోసం అన్ని విధాల సిద్ధమయ్యామని సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ తెలిపాడు. మహమ్మద్ షమీని సమర్థవంతంగా ఎదుర్కొంటామని ధీమా వ్యక్తం చేశాడు. ఆదివారం చెన్నై వేదికగా ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలో ఈస్ట్ జోన్‌తో సౌత్ జోన్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శనివారం మీడియా సమావేశంలో పాల్గొన్న తిలక్ వర్మ.. సౌత్ జోన్ తరఫున కేఎల్ రాహుల్ ఆడటం లేదని స్పష్టం చేశాడు. దేవదత్ పడిక్కల్‌తో పాటు సిరాజ్ బరిలోకి దిగుతున్నారని చెప్పాడు. 'సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని అడ్డుకునేందుకు సిద్ధంగానే ఉన్నాం. ఈ మ్యాచ్ రసవత్తరంగానే ఉండబోతుంది. గత మ్యాచ్‌లో షమీ ఎలా బౌలింగ్ చేశాడో మేం గమనించాం. బ్యాటర్లను ఇబ్బంది పెడుతూ లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తాడు. అతని బౌలింగ్‌ను ఎదుర్కొని సత్తా చాటుతాం. కేఎల్ రాహుల్ ఈ మ్యాచ్ ఆడటం లేదు.'అని తిలక్ వర్మ తెలిపాడు. 54 ఏళ్ల తర్వాత దులీప్ ట్రోఫీ ఫైనల్లో సౌత్ జోన్, ఈస్ట్ జోన్ తలపడుతున్నాయి. ఈ ఇరు జట్లు దులీప్ ట్రోఫీ ఫైనల్లో తలపడటం ఇది రెండోసారి మాత్రం. చివరి సారిగా 1970-71 సీజన్‌లో ముంబైలోని బ్రాబోర్న్ స్టేడియంలో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో సౌత్ జోన్ 10 వికెట్ల తేడాతో గెలుపొందింది.

# కల్వచర్లలో ఏ బి ఏ పి నూతన శకం ప్రారంభం







- మండల దీక్ష - జీవితాన్ని మార్చే మహా యజ్ఞం
- అయ్యప్ప అంటేనే క్రమశిక్షణ, సేవ, సమరసత
- కల్వచర్ల ఏ బి ఏ పి బ్రాంచ్ నూతన కమిటీ ప్రతిజ్ఞ

రామగిరి (పెద్దపల్లి జిల్లా ),05 సెప్టెంబర్ అక్షరం న్యూస్

కల్వచర్ల గ్రామంలో శుక్రవారం రాత్రి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏ బి ఏ పి ) కల్వచర్ల బ్రాంచ్ విస్తృత స్థాయి సమావేశం బి సత్యనారాయణ గురుస్వామి గారి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎబిఎపి తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కమాండంట్ జనగామ తిరుపతి పాల్గొన్నారు మరియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల సతీష్, కార్యదర్శి వేదాంతం శేష కుమార్ గురుస్వామి, కోశాధికారి పల్లెర్ల జగన్ గౌడ్, పి ఆర్ ఓ ఆర్ ఎస్ మూర్తి పాల్గొన్నారు. ముందుగా అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు చేసి హారతి, తీర్థ ప్రసాద వితరణ చేసారు. ముఖ్య అతిథి పాల్గొన్న జనగామ తిరుపతి మాట్లాడుతు ఎ బి ఎ పి యొక్క ప్రధాన లక్ష్యమైన అయ్యప్ప స్వామి తత్వం అనేది కేవలం ఒక వర్గానికి , ఒక ప్రాంతానికి పరిమితం కాదు అని అది సర్వమానవ సమానత్వానికి ప్రతీక అని అన్నారు. శబరిమలలో "తత్వమసి" అనే మహావాక్యం తో భేదాలు లేకుండా నల్లని వస్త్రం ధరించి, స్వామియే శరణం అయ్యప్ప అంటూ అందరూ ఒక్కటిగా సాగే ఈ దీక్ష ఒక సామాజిక సమరసతా యజ్ఞం అని అన్నారు. మండల దీక్ష ద్వారా వ్యక్తిలో మానసిక నిగ్రహం, శారీరక శుద్ధి, ఆధ్యాత్మిక క్రమశిక్షణ అలవడుతుంది అని దురలవాట్లకు దూరంగా ఉండి సత్యం, ధర్మం, అహింస మార్గంలో నడవడమే అయ్యప్ప ధర్మం అని ఈ ధర్మాన్ని ప్రతి ఇంటికి చేర్చడమే ఏ బి ఏ పి సంస్థ ప్రధాన ధ్యేయం అని పేర్కొన్నారు. అయ్యప్ప ధర్మ ప్రచారంతో పాటుగా సేవా కార్యక్రమాలు అన్నదానం, గురుస్వాముల సన్మానం, ఇరుముడి కట్టు శిక్షణ, శబరిమల యాత్రికులకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను కల్వచర్ల బ్రాంచ్ ద్వారా విస్తృతంగా చేపట్టాలని తీర్మానించారు.అనంతరం కల్వచర్ల బ్రాంచ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా బి. సత్యనారాయణ గురు స్వామి, ఉపాధ్యక్షులుగా ఎం. లక్ష్మి నారాయణ స్వామి, కార్యదర్శిగా ఏ. నాగమల్లు స్వామి, సంయుక్త కార్యదర్శిగా బి. వి. సత్యనారాయణ స్వామి , పి.శోభన్ బాబు స్వామి, కోశాధికారిగా బి. సత్యనారాయణ స్వామి, వాలంటీర్స్ కెప్టెన్ గా బి. భూమయ్య స్వామి, సెంట్రల్ ఎలాక్ట్రాల్ మెంబెర్ గా ఈ. కుమార స్వామి, పి ఆర్ ఓ గా ఆకుల శ్రీనివాస్ స్వామి , కార్యవర్గ సభ్యులు గా బి. చిన్నా రావు స్వామి , పి. సదానందం స్వామి, పి శ్రీనివాస్ స్వామి, బొల్లెపెల్లి లక్ష్మన్ స్వామి, ఏ. కృష్ణ స్వామి, కాట మల్లయ్య స్వామి మరియు బి కుమార్ స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ సభ్యులకు వాలంటీర్ కమాడంట్ జనగామ తిరుపతి ప్రమాణ స్వీకారం చేయించి సంస్థ భాద్యతలను అప్పగించారు. నూతన కమిటీ సభ్యులు స్వామి సేవలో తమ వంతు కృషి చేస్తామని, కల్వచర్ల గ్రామాన్ని ఆధ్యాత్మికంగా మరింత ముందుకు తీసుకువెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, గురుస్వాములు, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

## రైతులు వరి కొయ్యలు కాల్చివేయడం వలన పర్యావరణానికి నష్టం జరుగుతుంది





- జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్
- మల్యాల రైతువేదికలో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ శిక్షణ

కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్ :

మండలంలోని మల్యాల గ్రామంలో గల రైతువేదికలో శనివారం వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ (ఆర్ పి ఎల్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ మాట్లాడుతూ... రైతులు వరి కోత అనంతరం కొయ్యకాలు (వరి గడ్డి) ని కాల్చడం వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుందని, వాటిని కాల్చకుండా నేచురల్ గ్యాస్ ప్లాంట్ కు పంపించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, పాడి పశువుల పెంపకం ద్వారా కలిగే లాభాలను వివరించారు.ఏడీఏ సునీత మాట్లాడుతూ... ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందకుండా శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణంలో వచ్చే మార్పులు, పంటలపై దాని ప్రభావం గురించి వివరించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు, ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.అనంతరం పత్తి, వరి పంటల క్షేత్ర సందర్శన నిర్వహించారు. పత్తిలో సాగు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి, వరిలో తడి-పొడి (ఏ డబ్ల్యు డి) విధానాన్ని అమలు చేసే పద్ధతిని క్షేత్రంలో పరిశీలించి రైతులకు వివరించారు. వానాకాలం సీజన్ పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే ద్వారానే నమోదు చేస్తున్నామని, రైతులు సాగు వివరాల నమోదులో వాలంటీర్లకు సహకరించాలని కోరారు.కేవీకే ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... వరి, పత్తి పంటలలో ఆశించే చీడపీడలు, వాటి నివారణ చర్యలు, బీటీ, నాన్-బీటీ రకాల వినియోగం, పురుగు మందులు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. సూర్యనారాయణ, ఏఈఓలు రాకేష్, మమత, సంగీత, మల్యాల సర్పంచ్ కొరకండ్ల స్వరూప శ్రీనివాస్, లక్ష్మాజిపల్లి సర్పంచ్ ముష్కే రేణుక కుమారస్వామి, వాగొడు రామన్నపల్లి సర్పంచ్ చింతం శ్రీలత రాంబాబు, కనగర్తి సర్పంచ్ రామంచ సంపత్, మల్యాల పిఏసిఎస్ చైర్మన్ ఉప్పుల తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ ఉడత వీరస్వామి తదితరులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.


## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా బర్ల శ్రీనివాస్




రామగిరి, (పెద్దపల్లి జిల్లా), సెప్టెంబర్ 5, అక్షరం న్యూస్:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు--2026లో విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు.కల్వచర్ల వంటి గ్రామీణ ప్రాంత నేపథ్యం కలిగిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంతో పాటు, ఆధునిక సమాజానికి అవసరమైన నూతన నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందిస్తూ, వారి సృజనాత్మకతను వెలికితీయడంలో శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖ అధికారి శారదలు బర్ల శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా శ్రీనివాస్ ఎంపిక కావడం పట్ల ప్రభుత్వ ఆమోదిత పాఠశాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అంజారెడ్డి, జిల్లా అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి, రామగుండం అధ్యక్షులు ఎ. సమ్మారావు, కార్యదర్శి కొత్త శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

## జమ్మికుంట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గా పాతకాల అనిల్



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 05/ అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పాతకాల అనిల్ ను నియమిస్తూ నియమక పత్రాన్ని ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర చైర్మన్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూహుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆశీస్సులతో, తనను జమ్మికుంట టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కి, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం కి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్ కు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ పదవిని గౌరవంగా భావిస్తూ, ఎస్సీ వర్గాల సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

## చీకటిలో కాలనీలు..!

- డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ కు వినతిపత్రం
- ఆంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, రాజీవ్ నగర్, బంజారా నగర్, గుల్షన్ నగర్ తదితర కాలనీలలో స్ట్రీట్ లైట్ల సమస్యపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ ని కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు కోసం ఫిర్యాదు చేయగా కొన్ని ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు కొంతవరకు చీకటి సమస్య నుంచి ఉపశమనం లభించిందని తెలిపారు. అయితే ఇంకా పలు ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళల్లో కాలనీలు చీకటిలోనే ఉంటున్నాయని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చీకటి కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు కూడా అవకాశం ఏర్పడే పరిస్థితి ఉందని పేర్కొన్నారు.మిగిలిపోయిన అన్ని ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లను వెంటనే ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. వినతిపత్రంపై డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించి మిగిలిన ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, రాము యాదవ్, రాజేందర్ రెడ్డి, భీముడు, సంతోష్, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా దొడ్డే శ్రీకాంత్

- నియామక పత్రం అందజేసిన టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 05/ అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ శ్రీకాంత్ ను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ ఎస్సి విభాగం చైర్మన్ మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ప్రోత్సహించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం అలాగే నా రాజకీయ ఎదుగుదలకు నిరంతరం అండగా నిలుస్తున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు అరుణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు గడపగడపకు చేరే విధంగా కృషి చేస్తానని,కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న దళితుల సమస్యలను గుర్తించి, పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాను రాహుల్ గాంధీ ఆశయాలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్తాను.హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీని, ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూనే పార్టీ కోసం ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ నాకు అప్పగించిన ఈ బాధ్యతను నిజాయితీగా అంకితభావంతో నిర్వహిస్తానని శ్రీకాంత్ తెలిపారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్. రాజా జన్మదిన వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్ :

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గ్రేడ్-×× కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎన్. రాజా జన్మదిన వేడుకలను శనివారం కాటన్ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ స్వప్న సదానందం మార్కెట్ కమిటీ సిబ్బంది ఆధ్వర్యంలో రాజా ని శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై వారి కుటుంబంపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయులను సత్కరించిన విద్యార్థులు



ఆంజనేయులు సాగర్‌శేరిలింగంపల్లి క్రైమ్ న్యూస్ ప్రతినిధి: అంజయ్య నగర్ డివిజన్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ హాజరై పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు (మొమెంటోలు) అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ, “తల్లిదండ్రుల తర్వాత మన జీవితాన్ని తీర్చిదిద్దే గొప్ప వ్యక్తులు గురువులు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి నడవడికను విద్యార్థులకు నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తారు” అని అన్నారు. ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో సమయం పాఠశాలలోనే గడుపుతూ, విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఒక మంచి గురువు చెప్పే మాటలు, చూపించే మార్గం విద్యార్థి జీవితంపై జీవితాంతం ప్రభావం చూపుతాయని తెలిపారు. గొప్ప తత్వవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినమైన సెప్టెంబర్ 5వ తేదీని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. గురువును దైవంతో సమానంగా భావించే మన సంస్కృతిలో ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. “మనకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కోరుకునే గురువులను గౌరవించడం మన అదృష్టంగా భావించాలి. మన విజయంతో మన గురువులు గర్వపడేలా ప్రతి విద్యార్థి కష్టపడాలి” అని విద్యార్థులకు ఆంజనేయులు సాగర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలమని,సిద్దిక్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, నాయకులు సురేష్ సాగర్, రామకృష్ణ, ఉపాధ్యాయులు కే. రవీందర్,రజిని, రంగనాథం, మాధవి, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్: :

వాసవి క్లబ్ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండలం పరిధిలోని మాచనపల్లి గ్రామంలో గల యు.పి.ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ బృందానికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ సభ్యులు మాట్లాడుతూ... భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే గురువుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్ , ట్రెజరరీ రేణి కుంట రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీరవెల్లి వేణుమాధవ్, వాసవి క్లబ్ జమ్మికుంట సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తికి నిలువెత్తు నిదర్శనం... కందగట్ల



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబరు05: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కందగట్ల గణేష్ ఉపాధ్యాయ వృత్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాడు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఎన్టీఆర్ అవార్డు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ఉమ్మడి వరంగల్ జిల్లా లయన్స్ క్లబ్ టీచర్ అవార్డు, ఎమ్.వి. రావు ఫౌండేషన్ సర్వేపల్లి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు టీచర్స్ హబ్ ఇండియా గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డును కందగట్ల గణేష్ శుక్రవారం అందుకున్నాడు. 31 ఏళ్లుగా ఆంగ్ల బోధనలో చేసిన సేవలకు గాను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఐదు అవారులను గణేష్ అందుకోవడం పట్ల సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.



1995లో ఆంగ్ల ఉపాధ్యాయ వృత్తి చేపట్టి 19 సంవత్సరాల పాటు పలు ప్రైవేటు విద్యాసంస్థలో పని చేసి 2014లో తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్లో పీజీటీ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారు మొదట జాఫర్ ఘడ్ మోడల్ స్కూల్లో విధులు నిర్వహించి, 2024లో వెల్ది మోడల్ స్కూల్కు బదిలీపై వచ్చారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణకు అధిక పాధాన్యం ఇస్తూ మొక్కలు నాటడం, వివిధ అంశాలపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించడంలో ఆయన సేవలను గుర్తించి జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఇప్పటి వరకు 20కి పైగా పురస్కారాలను పొందారు

## గిన్నిస్ రికార్డు సాధించిన సయ్యద్ నబియా సుల్తానాకు ఘన సన్మానం

- ఎల్లారెడ్డి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన ప్రతిభా వంతురాలు.
- ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన సయ్యద్ నబియా సుల్తా నా(తండ్రి: సయ్యద్ హబీబుల్లా)అరుదైన ఘనతను సా ధించి ఎల్లారెడ్డి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఆ మె సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డును పురస్కరించుకు ని ఎల్లారెడ్డి ముస్లింవెల్ఫేర్ కమిటీఆధ్వర్యంలో శనివా రం ఘనంగా సన్మానించారు.మల్లారెడ్డి యూనివర్సిటీ లో 36 గంటల పాటు నిర్వహించిన ఏజెంటిక్ ఏఐ హ్యా కథాన్--2025’లో పాల్గొని, ఏకంగా 2,089 మందితో క లిసి గిన్నిస్ వరల్డ్ రికార్డులో భాగస్వామిగా నిలిచారు. ఈ అరుదైన విజయంతో ఆమె తన కుటుంబానికే కా కుండా ఎల్లారెడ్డి ప్రాంతానికి, ముఖ్యంగా యువతకు ఆ మె స్ఫూర్తిగా నిలిచారు.ఈ సందర్భంగా ముస్లిం వెల్ఫేర్ కమిటీ సభ్యులు నబియా సుల్తానాను శాలువాతో ఘ నంగా సత్కరించి హృదయపూర్వకంగా అభినందించా రు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అ ధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూఎల్లారెడ్డి నేలపై పుట్టి ప్రపంచ రి కార్డు పుటల్లో చోటు సంపాదించిన నబియా సుల్తానా వి జయం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని. ఆమె విజయగా థ రాబోయే తరాల యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆ కాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు షేక్ గయాజుద్దీన్, ఉపాధ్యక్షుడు సయ్యద్ మీర్, ముక్రమ్ అలీ, ప్రధాన కార్యదర్శి అజీజుర్ రెహ మాన్, జాయింట్ సెక్రటరీలు అహ్మద్ పాషా, హబీబ్ జా నీ, కమిటీ సభ్యులు ఎండి నయీమ్, సమీర్, హఫీజ్ ర ఫీఖుల్లా తదితరులు పాల్గొన్నారు.

## 200 కోట్ల క్లబ్‌లో రవితేజ ‘ఇరుముడి’

మాస్ మహరాజ్ రవితేజ హీరోగా నటించిన తాజా చిత్రం ‘ఇరుముడి’. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఫలితంగా ఈ చిత్రం రూ.200 కోట్ల వసూళ్లను రాబట్టినట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ చిత్రం ఇంతటి భారీ విజయానికి గల కారణాలను పరిశీలిస్తే, ఎక్కువగా మాస్ యాంగిల్‌లో కనిపించే రవితేజ ఇందులో భిన్నమైన పాత్రలో కనిపించారు. సాధారణ మధ్యతరగతి తండ్రి (త్రినాథ్)గా కనిపించారు. కూతురి ప్రేమకోసం పరితపించే తండ్రిగా భావోద్వేగభరితమైన నటనతో ఆకట్టుకున్నారు. ఆయన అభినయం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగు ప్రజలకు, ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులకు బాగా తెలిసిన ఇరుముడి దీక్ష గురించి ఈ సినిమాలో చూపించారు. ఈ అంశం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. తన ప్రాణమైన కూతురు మణెమ్మ (బేబీ నక్షత్ర) కోసం రవితేజ 41 రోజుల అయ్యప్ప దీక్షను స్వీకరిస్తారు. ఆ దీక్ష ఆయన జీవితాన్ని ఎలా మార్చిందనేది కథలో కీలకమైన అంశం. ఈ రెండు అంశాలకు తోడు సెంటిమెంట్‌తో పాటు ఊహించని మలుపులు, క్లైమాక్స్ ట్విస్ట్ ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి. ఇది కూడా సినిమా విజయానికి ఓ కారణంగా చెప్పొచ్చు.

# సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలను తిప్పికొడతాం

- **కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలి: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటుపరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, కార్మికుల హక్కులను కాలరాస్తోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి పరిరక్షణ సదస్సులో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని నెరవేర్చలేకపోయిందని చందర్ విమర్శించారు. ప్రభుత్వ విధానాలతో కార్మిక వర్గం తీవ్ర నిరాశకు గురవుతోందన్నారు. సింగరేణిని పూర్తిస్థాయిలో ప్రైవేటీకరించడంతో పాటు కార్మికుల వారసత్వ ఉద్యోగాలను నిలిపివేసేందుకు కూడా కుట్ర జరుగుతోందని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికులకు ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని చందర్ అన్నారు. కార్మికులకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వడంతో పాటు 19 వేల మందికి పైగా వారసత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. సకల జనుల సమ్మె కాలం నుంచి కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పోరాడిందని తెలిపారు.



**ప్రతి గనిలో నిరసనలు**

కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని చందర్ పిలుపునిచ్చారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రతి గని వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే లక్ష్యంతో కార్మికులు ఐక్యంగా పనిచేయాలని కోరారు.ఈ సదస్సులో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మిర్యాల రాజిరెడ్డి, కౌశిక హరి వ్యాల హరీష్ రెడ్డి మురళీధర్ రావు, మేకల సమ్మయ్య యాదవ్, పార్లపల్లి రవి, చెల్పూరి సతీష్, మూల విజయరెడ్డి, కవిత సరోజిని, సత్యవతి, ఐ. సత్యం, జావిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, అనిల్‌రెడ్డి, భేతి చంద్రయ్య, ఇందూరు సత్యనారాయణ, కర్క శ్రీనివాస్, ఆర్‌జీ-1 ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, ఆర్‌జీ-2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## వీధి లైట్లపై "డిసి" కి వినతి పత్రం ఇచ్చిన..



ఆంజనేయులు సాగర్ శేరిలింగంపల్లి క్రైమ్ న్యూస్ ప్రతినిధి: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, రాజీవ్ నగర్, బంజారా నగర్, గుల్షన్ నగర్ తదితర కాలనీలలో స్ట్రీట్ లైట్ల సమస్యపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ ని కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు కోసం ఫిర్యాదు చేయగా కొన్ని ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు కొంతవరకు చీకటి సమస్య నుంచి ఉపశమనం లభించిందని తెలిపారు. అయితే ఇంకా పలు ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళల్లో కాలనీలు చీకటిలోనే ఉంటున్నాయని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చీకటి కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు కూడా అవకాశం ఏర్పడే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. మిగిలిపోయిన అన్ని ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లను వెంటనే ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. వినతిపత్రంపై డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించి మిగిలిన ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, రాము యాదవ్, రాజేందర్ రెడ్డి, భీముడు, సంతోష్, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

- **ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**



సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 5: అక్షరం న్యూస్: మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నేరేడుచర్లలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బట్టు మధు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, ఆ జన్మకు సార్థకత చేకూరేలా విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించడమే కాకుండా విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించి, వారిని ప్రేరేపిస్తూ జీవితానికి మార్గదర్శిగా నిలుస్తాడన్నారు.అనంతరం విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, గురుదక్షిణగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

## విద్యా సేవలకు దక్కిన గౌరవం

- **జిల్లా స్థాయిలో ఉత్తమ అధ్యాపకులుగా జీజేసీ సూర్యాపేట అధ్యాపకులు**



సూర్యాపేట,టౌన్ సెప్టెంబర్ 5: అక్షరం న్యూస్: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా స్థాయిలో ఉత్తమ అధ్యాపకులుగా అవార్డులు అందుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల సూర్యాపేటకు చెందిన ఐదుగురు అధ్యాపకులకు అభినందనలు వెల్లువెత్తాయి.జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రిన్సిపల్ పెరుమళ్ళ యాదయ్య వీ.డి.ఎస్. ప్రసాద్, ఎస్.కే. బషీర్ ఉన్నిసా బేగం, ఆర్. గురవయ్య, జి. సైదులు, జి. నవీన్ కుమార్ ఉత్తమ అధ్యాపక అవార్డులు అందుకున్నారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో, విద్యా ప్రమాణాల పెంపులో అధ్యాపకులు అందిస్తున్న సేవలకు ఈ అవార్డులు గుర్తింపుగా నిలిచాయని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. అవార్డు గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తున్న ఉత్తమ అధ్యాపకులను అభినందిస్తూ, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 05 అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని గ్రామంలో ఇందుర్తి ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి మరియు ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఘనంగా శాలవలతో సన్మానం చేసిఈ కార్యక్రమంలో శ్రీ కావటి రాజు యాదవ్. యాదవ సంఘం మాజీ మండల అధ్యక్షులు పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుల్లూరి శ్రీనివాస్ సహా ఉపాధ్యాయుడు మేకల కుమారస్వామి, అంగన్వాడీ టీచర్ మారం సంధ్య ప్రీ ప్రైమరీ టీచర్ కంకణాల శివాంజలి ఆయా చెలికాని భవాని,మారం సుధాకర్ రెడ్డి, మద్దూరి శ్రీనివాస్ , సంజీవ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన అభినందనలు



సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 5: అక్షరం న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న శ్రీ వెంకటరమణ, డా. సైదులు, శ్రీ శ్రీనివాసులను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నీరజ అభినందించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపాల్, విద్యార్థుల అభ్యున్నతికి, విద్యారంగ అభివృద్ధికి వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ముగ్గురు ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు

- **అవసరమైన చోట స్తంభాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన**
- **స్థానిక సర్పంచ్ మాచర్ల కుమారస్వామి..**



భీమదేవరపల్లి: మండల కేంద్రంలో నెలకొన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ అధికారులను ఆదేశించారు. శనివారం భీమదేవరపల్లి గ్రామంలో ఆయన పర్యటించి విద్యుత్తు సమస్యలను పరిశీలించారు. స్థానిక సర్పంచ్ మాచర్ల కుమారస్వామితో కలిసి గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల కుమారస్వామి గ్రామంలో నెలకొన్న విద్యుత్తు సమస్యలను సూపరింటెండెంట్ ఇంజినీర్ దృష్టికి తీసుకెళ్లారు. అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు విద్యుత్తు లైన్లకు సంబంధించిన సమస్యలను వివరించారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను పరిష్కరించాలని కోరారు.దీనిపై స్పందించిన ఎస్‌ఈ గ్రామంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలని ఏఈ లక్ష్మణ్‌నాయక్‌కు సూచించారు. వంగర రోడ్డులో పులింటి రాజు ఇంటిపై నుంచి వెళ్తున్న ఏజీఎల్ విద్యుత్తు లైన్‌ను పక్కకు మార్చి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడీ, ఏఈ లక్ష్మణ్‌నాయక్,లైన్ మెన్ బాలరాజు, ఉపసర్పంచ్ శనిగరం ఐలయ్య, సాగంటి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ అనారోగ్యం తో మృతి

మద్నూర్ / సెప్టెంబర్ 05 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )



మద్నూర్ కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్ అనారోగ్యం తో మృతి చెందటం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మెరుగైన ఆరోగ్యం కోసం హైదరాబాద్ ప్రవేటు ఆసుపత్రికి తీసుకోవెల్లగా చికిత్స పొందుతూ మృతి చెందటం వళ్ళ ఉమ్మడి మండలాల్లో ప్రజలు ద్రిగ్బంది చెందుతున్నరు. ప్రజ్ఞ కుమార్ రాజకీయంగా, సామజిక సేవాల కోసం ముందుండే వ్యక్తి ఆకస్మాత్తుగా చనిపోవడం పట్ల బందు మిత్రులు, స్నేహితులు, రాజకీయ నాయకులు శోకసముద్రం లో ఉన్నారు. జుక్కల్ నియోజక వర్గం లో రాజకీయంగా, సామజికంగా మంచి లక్షణాలు కలిగి నలుగురికి సహాయ పడే వ్యక్తి మృతి చెందటం మూలంగా ప్రజలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. గత అసెంబ్లీ శాసన సభ ఎన్నికల్లో బి. యాస్పి. పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది. అయన కు భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మంచిగా ఉంచాలని ఉమ్మడి మండలాల ప్రజలు కోర్తున్నారు. అయన అంత్యక్రియలు ఆదివారం రోజున అందజా 10 గంటల తరువాత నిర్వహించ్చేటట్లు ఉన్నదని స్నేహితులు తెలిపారు.

## పిట్టల ఎల్లయ్యపల్లి లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 05 అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించారు. సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తవుటమ్ సంతోష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ఈ దేశ రాష్ట్రపతిగా అత్యుత్తమ సేవలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సుమలత మరియు పూర్వ ప్రాథమిక పాఠశాల సిబ్బంది పద్మ మరియు మానస. మరియు విద్యా అభిమాని యాదగిరి సమ్మయ్య.. లత. మధురమ్మ మరియువిద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎర్త్ వైర్ తాకి మూడేళ్ల బాలుడి మృతి

- **భీమదేవరపల్లి మండలం గొల్లపల్లిలో విషాదం..**
- **విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం..**



ఎ ా న ృ క ొ ం డ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:

పొలంలో ఆడుకుంటున్న మూడేళ్ల బాలుడు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన విషాద ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో చో టు చే సు కుం ది. వీరభద్రనగర్‌కు చెందిన బానత్ సంపత్, సునీత దంపతుల కుమారుడు రిషి (3) మృతిచెందాడు.సంపత్, సునీత దంపతులు వ్యవసాయ కూలి పనుల కోసం గొల్లపల్లికి వెళ్లారు. సునీత తన కుమారుడు రిషిని వెంట తీసుకెళ్లింది. తల్లి కూలి పనుల్లో ఉండగా బాలుడు సమీపంలో ఆడుకుంటూ వెళ్లి భూమిలో పాతి ఉన్న విద్యుత్ ఎర్త్ వైర్‌ను తాకినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో విద్యుత్ షాక్‌కు గురై బాలుడు అక్కడికక్కడే మృతిచెందినట్లు పేర్కొన్నారు.కళ్ల ముందే కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.అధికారులపై గ్రామస్థుల ఆగ్రహంఎర్త్ వైర్‌లోకి విద్యుత్ సరఫరా ఎలా జరిగిందని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు. ఘటనకు కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలించి ఇప్పటికైనా విద్యుత్ సంబంధిత అధికారులు అంత నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.బాలుడిని కోల్పోయిన నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ పై అధికారులు విద్యుత్ లైన్లు, ఎర్త్ వైర్లను చేపట్టాలని అన్నారు.

## జామి ప్రసాదరావుకు 'నేషనల్ ఎడ్యుకేషన్ శిరోమణి అవార్డు'



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్

"స్వదేశ్ సంస్థాన్ ఇండియా", అయోధ్య వారి ఆధ్వర్యంలో శనివారం, 5 సెప్టెంబర్ 2026న నిర్వహించిన కార్యక్రమంలో 'నేషనల్ ఎడ్యుకేషన్ శిరోమణి అవార్డు' ను సింగరేణి కాలరీస్ (ఎయిడెడ్) ఉన్నత పాఠశాల, కళ్యాణిఖనిలో సీనియర్ హిందీ పండితులుగా సేవలందిస్తున్న విద్యాసాగర్ జామి ప్రసాదరావు అందుకున్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల మందమర్రి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు మంచిర్యాల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేసి జామి ప్రసాదరావును అభినందించారు. విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలకు ఈ పురస్కారం మరింత గుర్తింపును తీసుకువచ్చిందని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.


## పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి




మంచిర్యాల జిల్లా, మందమర్రి, సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్ –:

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బి.సి.ఎస్.సి.ఎస్.టి. జె.ఏ.సి మందమర్రి మండల అధ్యక్షులు మేడి రాజు డిమాండ్ చేశారు. శనివారం మందమర్రి మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ కు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా మందమర్రి మండల అధ్యక్షులు మేడి.రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు రూ.14,000 కోట్ల ఫీజు రీఇంబర్స్‌మెంట్ ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫీజులు చెల్లించకపోవడం కారణంగా ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కళాశాలల్లో తమ చదువులను కొనసాగించలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. యాజమాన్యాలు ఒత్తిడి చేస్తుండటంతో విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక, పైచదువులకు వెళ్లలేక తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని, కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఈ సంక్షోభం ఒక కోటి కుటుంబాలపై నేరుగా దుష్ప్రభావం చూపుతోందని, అందువల్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి, విద్యార్థులు ఎటువంటి ఆటంకం లేకుండా తమ విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అపరాధరుసుము చెల్లించే ఫీజులతో నిమిత్తం లేకుండా విద్యార్థుల సర్టిఫికెట్లను కాలేజీ యాజమాన్యాలు ఇచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకుంటూ ఒక జి.ఓ' ని విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందిపాట రాజు, వెంకటేష్, సి. హెచ్.కుమార్, పొట్ట భూమయ్య లు పాల్గొన్నారు.

## 12 న జాతీయ న్యాయ సేవా సంస్థ లోక్ అదాలత్



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్ –:

జాతీయ లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ఈనెల 12న లోకాదాలత్ నిర్వహిస్తున్నట్లు సివిల్ కోర్టు జడ్జి నిరోష తెలిపారు. వివిధ రకాల పెండింగ్ కేసులు మరియు కోర్టుకు వెళ్లకముందు ఉన్న వివాదాలను పరస్పర అంగీకారంతో, సత్వరంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో తమ వివాదాలను పరిష్కరించుకోవచ్చన్నారు. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియకు ప్రత్యామ్నాయంగా సులభమైన పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమకు సంబంధించిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు మందమర్రి కోర్టు కి రావలసిందిగా కోరుతున్నాన్నారు. సెప్టెంబర్ 12 న నిర్వహించబడే లోక్ అదాలత్‌లో పాల్గొని, మీ వివాదాలకు సత్వర పరిష్కారం పొందాలన్నారు.

## కత్తల్‌వాడి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



మద్నూర్ / సెప్టెంబర్ 05 (అక్షరం న్యూస్ – కామారెడ్డి):

కత్తల్‌వాడి ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలను కొనియాడారు. కత్తల్ వాడి గ్రామస్తులు ఉపాధ్యాయరాలును శాలువా తో సన్మానం చేసి ఉపాధ్యాయ దినోత్సవం శు భాకాంక్షలు టీచర్లకు తెలియ జెశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ జ్యోతి వాగ్మారె మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, మంచి క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలను నేర్పించాలని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



మద్నూర్ / సెప్టెంబర్ 05 ( అక్షరం న్యూస్ –కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలోని సెట్ రామ్ సుఖ్ బల్ ముఖ్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం విద్యార్థులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ 05 సర్వేపల్లి రాధ కృష్ణ యొక్క జన్మదిన సందర్భంగా విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు ఉపాధ్యాయ బాధ్యత నిర్వహించడం జరిగింది. విద్యార్థినియులు శారీస్ కట్టుకొని రావడం కళాశాల ప్రాంగణం ఒక పండుగ లాగా ఏర్పడం జరిగింది. వారికి కేటాయించిన క్లాసులకు వెళ్లి విద్యార్థులకు పాఠ్య విద్య బోధన చెప్పడం జరిగింది.ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారు ఉపాధ్యాయ బాధ్యతలు నిర్వహించడం వలన భవిష్యత్తులో మంచిగా చదివి మేము కూడా ఉపాధ్యాయులు, డాక్టర్లు, పోలీస్ ఆఫీసర్, ఇంజినీయర్లు, కలెక్టర్, ఎస్పి లు అవుతామని వారికి నమ్మకం కలుగటం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయ బాధ్యతలు ద్వారా భవిష్యత్తు లో మంచిగా చదివి పాఠ్య పుస్తక జ్ఞాన బుద్ధితో పోటీతత్వ లక్షణాలు ఏర్పార్చుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించడం జరుగుతుందని వారి లో ఒక రకమైన ఆలోచనలు, పోటీ తత్వ లక్షణాలు ఏర్పడుతాయాని తెలిపారు. ఉపాధ్యాయ బాధ్యతలు చేపట్టిన విద్యాతులు ఈ రోజు పాఠశాలలో ఉత్సాహం, ఉల్లాసం తో మేము కూడా ఉపాధ్యాయ వృత్తి లక్షణాలు బోధన పద్ధతులు, క్రమ శిక్షణ తో విద్య బోధన అందించడం పట్ల ఉపాధ్యాయులు సంతోష వ్యక్త పర్చడం జరిగింది. కాలేజీ యొక్క లెక్చరర్లు కూడా ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన వారికి భరోసా కల్పిస్తూ వారిలో మనోధైర్యం కల్పించడం జరిగింది. వారి లో ఉన్నటువంటి జ్ఞాపక శక్తి ని పాఠ్య రూపంలో వ్యక్త పర్చడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం సభ్యులు సంపత్ రెడ్డి, ఖయ్యూమ్, విశ్వజిత్, నాగ రాజు, రాజ్ కుమార్, నికిత, పాల్గొన్నారు.

## పాత స్థానంలోనే భవనం నిర్మించాలి అని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఊరి బయట కడితే ఊరుకునేది లేదు!



ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 05 అక్షరం న్యూస్

గ్రామ ప్రజలందరికీ నడిబొడ్డున అందుబాటులో ఉండాల్సిన ఇందుర్తి గ్రామ పంచాయతీ భవనాన్ని కొందరి వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల కోసం ఊరి బయటకు తరలించే కుట్రలను ఉపేక్షించేది లేదని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ భవనాన్ని పాత స్థానంలోనే పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు శుక్రవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ఆయన నివాసంలో నేరుగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, నాయకులు మాట్లాడుతూ.. రోజువారీ పనుల కోసం పంచాయతీకి వచ్చే పౌరులకు ప్రతి విషయంలోనూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరి బయట గ్రామపంచాయతీ నిర్మిస్తే అక్కడికి ఏ అధికారి ఎప్పుడు వస్తున్నారో, ఏ పనులు చేపడుతున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి దాపురిస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా వయోవృద్ధులు, వికలాంగులు, మహిళలు గ్రామ పంచాయతీ సేవలు పొందలేక తీవ్ర అన్యాయానికి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు.సర్పంచ్ ఎన్నికల సమయంలో "పాత స్థలంలోనే నూతన భవనం నిర్మిస్తాం" అని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని ప్రజాప్రతినిధులు నిలబెట్టుకోవాలని, ఇది మెజారిటీ గ్రామ ప్రజల ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా బలవంతంగా ఊరి బయట భవనాన్ని నిర్మించేందుకు పూనుకుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తక్షణమే అధికారులు స్పందించి నిర్ణయాన్ని మార్చుకోకపోతే ఊరంతా ఏకమై పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేపడతామని ఖరాఖండిగా చెప్పారు.అయితే, గ్రామ ప్రజల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పనులను ఆపాలని కాంట్రాక్టర్ కు ఫోన్ లో చెప్పినట్టు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు, యువతతో కలిపి సుమారు అరవై నుంచి డెబ్బై మంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం ఇచ్చిన వారిలో పి. రజిత,టీ ఎల్లమ్మ,బి. కొమురమ్మ, పి. సంధ్య, పి. స్వరూప, పి. రమ, బి. లచ్చుమ్మ,టీ. ప్రమీల,డి. సమ్మక్క, ఏ. పద్మ, పి. ప్రతాప్ రెడ్డి, బి. అంజయ్య, యాట రాజయ్య, కె. సదయ్య, స్వప్నకర్ రెడ్డి, రామస్వామి, సతీష్ రెడ్డి, అనిల్, సారయ్య, జీవన్, ప్రశాంత్, శ్రీనివాస్,ఎస్సి,ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సిరిపెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి / సెప్టెంబర్ 5 / అక్షరం న్యూస్–:

సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎనలేనిదని అశ్వారావు పేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ ప్రశంసించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ములకలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల గురుపూజోత్సవం ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన వేడుక ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేశారు.విద్యార్థులకు మేలిమి విద్యను అందించడంతో పాటు వారిలో నైతిక విలువలు, మంచి నడవడిక, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు పడుతున్న శ్రమను ఆయన కొనియాడారు. అనంతరం నియోజకవర్గ, మండల స్థాయిలలో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గురువులు, ప్రధానోపాధ్యాయులు అలాగే మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బందిని శాసనసభ్యులు, విద్యాశాఖ అధికారులు సత్కరించి సన్మాన పత్రాలు అందజేశారు.విద్యారంగం మరింత పురోగతి సాధించడానికి ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో కిడ్నీ వ్యాధి నిపుణుల సేవలు

- ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు.
- ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.దేవేందర్ రెడ్డి.



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 05/ అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రతి ఆదివారం ప్రముఖ కిడ్నీ స్పెషలిస్ట్ డా. గీతాంజలి నరేష్ అందుబాటులో ఉంటారని ఈ యొక్క సదవకాశాన్ని పట్టణ ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ .దేవేందర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఆదివారం మధ్యాహ్నం 1:00 గం. నుండి సాయంత్రం 5:00 గం. వరకు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, జమ్మికుంట నందు కిడ్నీ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక సంప్రదింపులు, చికిత్స అందించనున్నారు.కిడ్నీలో రాళ్లు, కిడ్నీ వాపు, మూత్ర సంబంధిత సమస్యలు, క్రియాటినిన్ పెరగడం తదితర సమస్యలతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.సంప్రదించాల్సిన చిరునామా:ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, జమ్మికుంట.ముందస్తు అపాయింట్మెంట్ కోసం సంప్రదించండి: 9866078934

## మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 5 / అక్షరం న్యూస్ –:

కొత్తగూడెం కార్పోరేషన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని 12 వ వార్డులో గల మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురువుల ఔన్నత్యాన్ని చాటి చెబుతూ తెలుగు, హిందీ,ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో విద్యార్థులు ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలతో గురువుల గొప్పదనాన్ని చాటి చెప్పారు. అలాగే తరగతుల వారిగా విద్యార్థులు తమ తమ క్లాస్ టీచర్లకు కానుకలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ నేటి భౌతిక వాద సమాజం లో విద్యను వ్యాపార దృక్పథం తో చూస్తూ గురువులను గౌరవించటం లేదని ఇది సరికాదన్నారు. సంవత్సరాల తరబడి అదే తరగతి గదుల్లో ఉంటూ, తమ విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చే నిస్వార్థ పరులైన టీచర్లను మనమంతా గౌరవించిన నాడే దేశాభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అద్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు శిరీష, సల్మా, నాజీయా, సరస్వతీ, లతీఫా, జేఫీషా, అనితా, విజయలక్ష్మీ, సుహాన, కమల తదితరులు పాల్గొన్నారు.




# సేవా స్ఫూర్తికి ప్రతీకగా కోదండరాం జన్మదిన వేడుకలు



- రక్తదానం.. భారీ అన్నదానం.. అనాథ పిల్లలకు నోట్ పుస్తకాల పంపిణీ.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 5 / అక్షరం న్యూస్–:

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ పోనుగోటి సంపత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను కేవలం కేక్ కటింగ్, శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా



సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలకు నాంది పలకాలని కోరారు. రక్తదాన కార్యక్రమం, కేక్ కటింగ్, భారీ అన్నదానం, అనాథ పిల్లలకు నోట్ పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలను ఒకే వేదికగా నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను సంపత్ చాటిచెప్పారు. సాధారణంగా జన్మదిన వేడుకలను వ్యక్తిగత సంబరాలుగా నిర్వహించడం పరిపాటిగా మారిందని అలాంటి వ్యవస్థకు స్వస్తి చెప్పి, రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడే అవకాశం కల్పించాలన్నారు. యువతలో సేవా భావాన్ని పెంపొందించడమే కోదండరాం లక్ష్యమని దానికనుగుణంగానే మనమందరం పనిచేయాలని పొనుగోటి సంపత్ తెలిపారు. అదేవిధంగా కోదండరాం జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్ యార్డ్ లోని హమాలీలకు, రోడ్లపై ఉన్న అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం కంటే గొప్ప మానవతా సేవ మరొకటి లేదనే భావనతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలోని సత్యసాయి అనాథ శరణాలయం, వనవాసి శరణాలయంలో




అనాథ పిల్లలకు నోట్ పుస్తకాలు మరియు చదువుకునే సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు అనే భావనతో, ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడిన పిల్లలకు విద్యా సామగ్రి అందించడం ద్వారా వారికి అండగా నిలిచామన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష అయినటువంటి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రొఫెసర్





ఎమ్మెల్సీ కోదండరాం జన్మదిన పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు మరియు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోదండరాం ఆయురారోగ్యాలతో





ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కోదండరాం పోషించిన పాత్రను గుర్తు చేసుకుంటూ పలువురు వక్తలు ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమం ప్రజల ఆకాంక్షలు, హక్కులు, ఆత్మగౌరవం చుట్టూ సాగిందని, అదే స్ఫూర్తితో సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం అవసరమని పేర్కొన్నారు. ఈ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గొర్ల సురేష్, ఉద్యమ నాయకులు మధు, ఇజాజ్,రమేష్, వివిధ కళాశాలల విద్యార్థులు, మలిదశ తొలిదశ ఉద్యమకారులు పాల్గొన్నారు.






# శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం






- సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ. ఆదివాసీ బిడ్డ ఊకె శీరీష మృతి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.
- నిందితులకు ఉరి శిక్ష విధించాలి.
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్:

ములకలపల్లి మండలం చవిటిగూడెం గ్రామ ఆదివాసీ బిడ్డ ఊకె శీరీష మృతి ఘటన అత్యంత విషాదకరమని,ఈ ఘటనను ములకలపల్లి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం సేవలందించే నర్సు శీరీష ను కోల్పోవడం సమాజాన్ని కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.శీరీష మృతికి కారణమైన నిందితులకు ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని,శిరీష మృతిని తీవ్రంగా ఖండిస్తున్నామని,వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.శీరీష మృతి పై వచ్చిన ఆరోపణలను పోలీసులు ఎలాంటి పక్షపాతం లేకుండా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.దర్యాప్తులో నేరం రుజువైతే ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ విషాద ఘటనపై ప్రభుత్వం,పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం దెబ్బతింటుంది అని అన్నారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తరపున అండగా నిలబడతామని అన్నారు.మహిళల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి అని మహిళలకు పూర్తి భద్రత కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని శిరీష పేరు మీద మహిళా భద్రత చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.న్యాయం ఆలస్యం కావడం అంటే బాధిత కుటుంబం బాధను మరింత పెంచడమే అని అన్నారు.మహిళలపై జరుగుతున్న దాడులకు హింసకు సమాజం మొత్తం ఒక్కటై అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని,శీరీషకు న్యాయం జరిగే వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు,ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరి కిషోర్,రచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ,ముకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ,అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,ఉమ్మడి జిల్లా పౌర హక్కుల జిల్లా సహాయ కార్యదర్శి బండారు నాగేంద్రబాబు,రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు,ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి పద్దం లక్ష్మణరావు,టి యు సి ఐ డివిజన్ నాయకులు ఓరుగంటి శ్రీను,రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి పుప్పాల నాగేశ్వరరావు,చవిటిగూడెం మాజీ సర్పంచ్ కిసరి శ్రీనివాసరావు,నాయకులు చుక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గట్లనర్సింగాపూర్-కొత్తకొండ రహదారిపై హైలెవల్ బ్రిడ్జి

- రూ.2.50 కోట్లతో మంజూరు.
- వర్షాకాలంలో రాకపోకలకు ఊరట.
- మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు.
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి..

హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్-కొత్తకొండ రహదారిపై హైలెవల్ బ్రిడ్జి (హెచ్ఎల్బీ) నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. రహదారిలోని కిలోమీటర్ 0/0--2 వద్ద రూ.2.50 కోట్ల అంచనా వ్యయంతో వంతెన నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం జారీ చేసింది. ఎండిఆర్ ప్లాన్ 2026--27 కింద అదనపు బడ్జెట్ను కేటాయిస్తూ +.నా.ౕ.చీశీ.468 ద్వారా శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి.హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో గట్లనర్సింగాపూర్-కొత్తకొండ మార్గంలో ప్రజల రాకపోకలు సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారిపై రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గి ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది.



బ్రిడ్జి మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో హైలెవల్ బ్రిడ్జి మంజూరు కావడంపై కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, గట్లనర్సింగాపూర్ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్‌తో పాటు గట్లనర్సింగాపూర్, కొత్తకొండ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## చౌటుగూడెం వాసి ఊకె శిరీష హత్యపై దళిత సంఘాల ఆగ్రహం..

- నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్–:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఊకె రామలక్ష్మి కుమార్తె ఊకె శిరీష హైదరాబాద్‌లో నర్సింగ్ ఉద్యోగం చేస్తూ దుండగుల చేతిలో హత్యకు గురైన ఘటనపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ దారుణ ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పరామర్శించారు.కుమార్తెను కోల్పోయి రోదిస్తున్న తల్లి రామలక్ష్మికి తీరని అన్యాయం జరిగిందని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్ చేయాలి శిరీషను పొట్టనబెట్టుకున్న దుండగులను కఠినంగా శిక్షించాలని, ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.కోటి రూపాయలుబాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.జీవనోపాధి నిమిత్తం ఆ కుటుంబానికి 5 ఎకరాల సాగు భూమిని కేటాయించాలి.కుటుంబ పోషణ కోసం శిరీష తల్లికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.ఈ పరామర్శ కార్యక్రమంలో తెలంగాణ దళిత సమితి అధ్యక్షులు వంగలపూడి శ్రీను, జిల్లా అధ్యక్షులు బాబూరావు, రాష్ట్ర మహిళా మండలి నాయకులు జాయ్ క్రిస్టల్, రాష్ట్ర నాయకులు వేణు, లోకల్ నాయకులు వెంకయ్య, శివరంజని, కొత్తగూడెం జేఈవో ఎస్సీ ఆఫీస్ ఉదయ్ కుమార్, భద్రాచలం ఎస్సీ ఆఫీస్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మంత్రి సీతక్కపై జనసేన నాయకుడు తనిష్ అనుచిత వ్యాఖ్యలు సరికావు - సర్పంచ్ కుంజా వినోద్

- శిరీష బాధిత కుటుంబాన్ని రాజకీయ విమర్శలకు వాడుకోవద్దు.
- బాధితుల కన్నీళ్లను రాజకీయ మైలేజ్ కోసం ఉపయోగించడం బాధాకరం.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్–:

మంత్రి సీతక్కపై జనసేన నాయకుడు తనిష్ చేసిన అనుచిత వ్యాఖ్యలను జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ తీవ్రంగా ఖండించారు. శిరీష బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మంత్రిపై చేసిన వ్యాఖ్యలు సరికావని స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున రూ.7.30 లక్షల సహాయం అందగా, మంత్రి సీతక్క మరియు స్థానిక ఎమ్మెల్యే కలిసి వ్యక్తిగతంగా రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని, ఇందిరమ్మ ఇల్లు మరియు ఉద్యోగ హామీని నోరు మూయించేందుకు ఇచ్చే డబ్బుగా అభివర్ణించడం బాధిత కుటుంబాన్ని అవమానించడమేనని కుంజా వినోద్ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు అందరికీ ఉందని, కానీ మహిళా మంత్రి సీతక్కను లక్ష్యంగా చేసుకుని అనుచిత పదజాలం వాడటం బాధాకరమని పేర్కొన్నారు. రాజకీయ మైలేజ్ పక్కన పెట్టి, శిరీష కుటుంబానికి న్యాయం జరిగేలా నిందితులకు కఠిన శిక్ష పడేలా పోరాడాలని ఆయన సూచించారు.

## కరీంనగర్ లో ఘనంగా ప్రజాపాలన వెయ్యి రోజుల విజయోత్సవ వేడుకలు

- విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్



కరీంనగర్/ హుజురాబాద్/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర అధ్యక్షులు అంజన్ కుమార్, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, పురమల్ల శ్రీను తో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.హుజురాబాద్ నియోజకవర్గం నుండి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు జై కాంగ్రెస్ నినాదాలతో ఇందిరా చౌక్ ను మార్మోగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఫ్లకార్డుల రూపంలో ప్రదర్శించారు. తీన్మార్ డప్పు వాయిద్యాలతో కార్యకర్తలు స్టెప్పులేస్తూ జోష్ నింపారు. అనంతరం నాయకులు భారీ కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎల్. సుజాత





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 5 /అక్షరం న్యూస్ –:

గురు పూజ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని కంపగూడెం పాఠశాల ఉపాధ్యాయురాలు ఎల్. సుజాత జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యాబోధనలో ఆమె చూపుతున్న ప్రతిభ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించిన అధికారులు ఈ అవార్డుకు ఆమెను ఎంపిక చేశారు.

?స్థానికంగా నిర్వహించిన గురు పూజోత్సవ వేడుకల్లో భాగంగా ఆమె ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయులు సుజాతను ప్రత్యేకంగా అభినందించారు. విద్యారంగానికి ఆమె అందిస్తున్న నిరంతర సేవలు మరువలేనివని, ఇలాంటి పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మరియు సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా..

- అన్ని రంగాల్లో పెద్దపల్లి ముందంజ..
- కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారు..
- కేటీఆర్ అసత్య ప్రచారాలు మానుకోవాలి.
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు.




పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 05 / అక్షరం న్యూస్ –:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్ నుంచి జెండా చౌరస్తా వరకు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. రైతుల నుంచి గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత నియోజకవర్గంలో తనదేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1540 కోట్లు సన్న ధాన్యానికి బోనస్ చెల్లిస్తే, పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.80.68 కోట్లను రైతులకు బోనస్ చెల్లించామని తెలిపారు. వరంగల్ డిక్లరేషన్ ఇచ్చిన హామీ మేరకు 25లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్లు ఒక్కో రైతుకు రూ. 2లక్షల చొప్పున రుణ మాఫీ చెల్లించి తిరిగి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏనాడైనా ఏ ఒక్క రైతుకైనా లక్ష రూపాయల రుణ మాఫీ ఏక కాలంలో చేశారా అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడవద్దని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంపై బీఆర్ఎస్ అక్కసు వెళ్లగక్కుతోందని దుయ్యబట్టారు. రూ. 5లక్షల నుంచి 10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదలకు గుడిసెల రహిత తెలంగాణ లక్ష్యంగా అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటికే మొదటి విడతలో 3వేల ఇళు నిర్మాణ దశలో ఉన్నాయని గుర్తు చేశారు. రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇంటి పథకంతో పేదల సొంతింటి కల నెరవేరిందన్నారు. మరో 10 రోజుల్లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ. 88కోట్లు విడుదల చేయించామని, పనులు కొనసాగుతున్నాయని, మరో 80 కోట్లు భూ సేకరణ కోసం నిధులు మంజూరు చేయించనున్నట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు విస్తరించి రూ. 53 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆస్పత్రి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు నంబర్ వన్ గా ఉన్నాయని కితాబునిచ్చారు. స్వయాన కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్లమెంట్ కేంద్రంలో రైల్వే బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయని, కానీ పెద్దపల్లిలో మాత్రం కూనరాం రైల్వే బ్రిడ్జి పనులు చకచక సాగి పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. రెండు, మూడు నెలల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి కూడా తీసుకువస్తామని తెలిపారు. అవినీతి రహిత పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలకు గతంలో 3100 కోట్ల వడ్డీ బకాయి పెట్టిన బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు హయంలో ఆమ్ ఆద్మీ బీమా యోజన పథకాన్ని కొనసాగిస్తున్నామని, విడతల వారీగా మహిళలకు వడ్డీ బకాయిలను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న రేవంత్ సర్కారుపై మాజీ మంత్రి కేటీఆర్ అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల పట్ల ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ప్రతిపక్షాలకు అది మింగుడుపడటం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## రామాలయంలో హుండీ చోరీకి యత్నం.. నిందితుల పట్టివేత

- వెంబడించి పట్టుకున్న గ్రామస్థులు
- అన్నపురెడ్డిపల్లి ఠాణాలో అప్పగింత.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్–:

ములకలపల్లి మండల పరిధిలోని చాపరాలపల్లి రామాలయంలో హుండీ చోరీ యత్నం కలకలం రేపింది. ఆలయంలోని హుండీని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించి, ఆటోలో తరలించేందుకు ప్రయత్నించారు. ఇది గమనించిన స్థానిక గ్రామస్థులు వెంటనే అప్రమత్తమై వారిని వెంబడించారు. పెంట్లం సమీపంలో నిందితులను పట్టుకుని అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి పోలీసులకు అప్పగించారు.ఎస్సై నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు ఖమ్మం ప్రాంతానికి చెందిన వారిగా ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి లోతుగా విచారణ చేపడుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



## డోంగ్లీ ప్రభుత్వ ఆసుపత్రిలో సమయ పాలన పాటించని వైద్యులు




మద్నూర్ / సెప్టెంబర్ 05 ( అక్షరం న్యూస్ – కామారెడ్డి )

డోంగ్లీ మండలం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య బృందం సభ్యులు సమయ పాలన పాటించకపోవడం తో చికిత్స కొరకు వచ్చిన వారు నిరాశ చెందటం జరుగుతుంది. శనివారం రోజున డోంగ్లీ ప్రభుత్వ ఆసుపత్రికి 10 గంటల వరకు ఒక్క డాక్టర్ కూడా సమయానికి రాకపోవడం మూలంగా ఆయా గ్రామాల నుండి వచ్చినటువంటి రోగస్థులు నిరాశ చెందటం జరుగుతుంది. డోంగ్లీ మండలానికి గ్రామ స్థాయి వాతావరణం ఉండటం తో ప్రజలు అధిక శాతం వ్యవసాయం పై ఆధారపడటం జరుగుతుంది. వారు ప్రతి రోజు వ్యవసాయ పనులకు, కూలి పనులకు 9:30 గంటల వరకు వెళ్తా ఉంటారు. వైరల్ ఫీవర్ అధికంగా ఉండటం తో ఆయా గ్రామాల నుండి చికిత్స కారులు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే వైద్యులు సమయానికి రాకపోవడం తో వారు మానసికంగా, నిరాశ చెందటం జరుగుతుంది. సమయానికి వైద్యులు వస్తే ప్రథమ చికిత్సలు నిర్వహించుకొని తమ పనులకు వెళ్తాం అని తెలిపారు. వైరల్ ఫీవర్ వాతావరణం ఉండటం తో వైద్యులు సమయ అనుసారం అందుబాటులో ఉండి మండల ప్రజలకు వైద్య సేవాలు అందించాలని మండల ప్రజలు కోర్తున్నారు. జిల్లా అధికారులు డోంగ్లీ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం సభ్యులు సమయ పాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోర్తున్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.

- జిల్లాకే ఆదర్శంగా ఏంపిపిఎస్ అధ్యాపకుల సేవలు.
- హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజు పటేల్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్ –: మంచిర్యాల జిల్లాకే గర్వకారణంగా మందమర్రి పట్టణం ఫిల్టర్ బెడ్ సమీపంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందని మంచిర్యాల లయన్స్ క్లబ్ హైటెక్ సిటీ అధ్యక్షుడు రాజు పటేల్ కొనియాడారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఏంపిపిఎస్ పాఠశాలలోని ఉపాధ్యాయులను హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ సభ్యులు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జనగామ ఉమాదేవి, ఉపాధ్యాయులు గుడి వెనుక రవి చింత కింది లలిత పొన్నాల మంజుల భీమ పుత్ర శ్రీనివాసులకు శాలువాలు కప్పి జ్ఞాపికను అందించి ఘనంగా సమానించారు. ఈ సందర్భంగా రాజు పటేల్ మాట్లాడుతూ, ఫిల్టర్ బెడ్ ప్రాంతంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల వినూత్న ఆలోచనలతో జిల్లా స్థాయిలో పలువురి ప్రశంసలను అందుకుంటుందని, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఉపాధ్యాయ దినోత్సవం రోజు విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి విద్యార్థులకు పాఠాలు నేర్పించడం వారి ఆలోచనలకు అద్దం పడుతుందని అన్నారు. వినూత్న ఆలోచనలతో భీమ పుత్ర శ్రీనివాస్ ప్రదర్శించిన శరీర అవయవాల పనితీరును పాటల రూపంలో చెప్పకుండా విద్యార్థుల కళ్ళకు కట్టే విధంగా మానవ శరీర భాగాలను ప్రదర్శించే దుస్తులను ధరించి విద్యార్థులకు పాఠాలు బోధించడంతో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ మీడియాలలో మందమర్రి పేరు మార్మోగి పోయిందన్నారు. 176 మంది విద్యార్థులతో ప్రైమరీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం అంటే ఉపాధ్యాయుల శ్రమ నిబద్ధతకి నిదర్శనమని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వారిని గుర్తించి మంచిర్యాల హైటెక్ సిటీ లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించి గుర్తించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సిహెచ్ రామయ్య ప్రోగ్రాం చైర్పర్సన్ ఇడిదినేని తిరుపతి క్యాబినెట్ సభ్యులు హనుమంతరావు పోచమల్లులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



కరీంనగర్ /చిగురుమామిడి సెప్టెంబర్ 05 ( అక్షరం న్యూస్) చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరూ ఉపాధ్యాయులకు శాలువా మరియు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి గురువుల యొక్క ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ యొక్క గొప్పతనాన్ని వారి సేవలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని ఆకాంక్షించారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు అయినప్పుడు మాత్రమే గురువులకు అసలైన ఆనందం కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయులు మంజుల, రమ్య,శైలజ, సంధ్య, సుస్మిత,రాధిక, లక్ష్మీ ప్రసన్న, సుజాత, అఖిల, జరీనా బేగం,షాజహాన,ఎలిజబెత్ లక్రా, సోనాలి బార్ల,మాన్సి సమద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డి ఎల్ పి ఓ విచారణ



కరీంనగర్ /చిగురుమామిడి /సెప్టెంబర్ 05 (అక్షరం న్యూస్)
చిగురుమామిడి మండలం ఇందుర్తి ఉప సర్పంచ్ చింతపూల అనిల్ , మరియు వార్డు సభ్యులు తిరుపతి, కిరణ్, అనిల్, లావణ్య, విజయ లు ఆగస్టు 24 న కరీంనగర్ ప్రజావాణిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పై తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేశారని ఫిర్యాదు చేయగా, శనివారం డి ఎల్ పి ఓ హరి కిషన్, ఇందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఇందుర్తి గ్రామానికి చెందిన షేక్ జహాబి ,భర్త షర్ఫుద్దీన్, కుమారుడు మగ్బుల్ పాష తన తల్లి మరణ ధ్రువీకరణ పత్రం కొరకు అర్జీ పెట్టుకోవడం జరిగిందని. మరియు నోటరీ (అఫిడవిట్) కూడా సమర్పించగా, దాని ఆధారంగా పంచాయతీ కార్యదర్శి మరణ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేశారని, డి ఎల్ పి ఓ తెలిపారు. గత గ్రామపంచాయతీ కార్యదర్శులు జనన, మరణ రిజిస్టర్లు లొ నమోదు చేయకపోవడం తో,షేక్ జహాబి మరణ ధ్రువీకరణ కూడా గత అధికారులు నమోదు చేయకపోవడంతో,నోటరీ (అఫిడవిట్) ఆధారంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మరణ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేశారని డి ఎల్ పి ఓ తెలిపారు. ఈ నివేదిక జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపుల నరేందర్, ఎంపీఓ లు కిరణ్, రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ అనిల్ వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా లక్కిరెడ్డి రాజిరెడ్డి



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:–
ముత్తారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లక్కిరెడ్డి రాజిరెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని ముత్తారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ మాట్ల హరికుమార్, ముల్కనూర్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వసంత రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రియదర్శిని తదితరులు రాజిరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన లక్కిరెడ్డి రాజిరెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందడం ముత్తారం గ్రామానికి, పాఠశాలకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, సిఆర్పి మాడుగుల హిమసాగర్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మాడుల నిర్మల, వార్డు సభ్యురాలు పార్నందుల నవిత, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, గ్రామస్తులు బుసుమల్ల రాజు, రేణిగుంట్ల విద్యాసాగర్, అనూష, కోమల, మమత తదితరులు పాల్గొన్నారు.

# తమన్నాకి ఆ హీరో ప్రపోజ్ చేసాడా?

మిల్కీబ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ప్రధానంగా తన ఫోకస్‌ను హిందీ చిత్ర పరిశ్రమపైనే పెట్టారు. ఐటెం సాంగ్స్‌తో పాటు హీరోయిన్‌గానూ ఆమెకు అవకాశాలు క్యూకడుతున్నాయి. విజయ్ వర్మతో బ్రేకప్ తర్వాత కెరీర్, వ్యాపారాలపై సరికొత్త ప్రణాళికలు రూపొందిస్తు న్నారు. ఇదిలాఉండగా ఓ స్టార్ హీరో వేదిక మీదే తమన్నాకు ప్రపోజ్ చేయడం ప్రాధాన్యత సంతరించు కుంది. లస్ట్ స్టోరీస్ 2 సమయంలో తన సహనటుడు విజయ్ వర్మతో తమన్నాకి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరూ కొన్నాళ్లు సీక్రెట్‌గా డేటింగ్ చేశారు. సినిమా ఫంక్షన్లు, ఈవెంట్స్, విహారయాత్రలతో తమన్నా – విజయ్ హల్‌చల్ చేశారు. కానీ ఎక్కడా కూడా తమ బంధాన్ని బయటపెట్టలేదు. ఆ తర్వాత నెమ్మదిగా ఇద్దరూ ఓపెన్ అయ్యారు. రేపో మాపో పెళ్లి అనుకుంటుండగా తమన్నా – విజయ్ వర్మలు అనూహ్యంగా విడిపోయారు. వీరి మధ్య బ్రేకప్‌కు దారి తీసిన కారణాలు ఏంటన్నది మాత్రం తెలియరాలేదు. కెరీర్‌లో నిలదొక్కుకోవాలని విజయ్ వర్మ.. పెళ్లి చేసుకుని జీవితంలో స్థిరపడాలని తమన్నా నిర్ణయించుకోవడమే ఇందుకు ప్రధాన కారణంగా బాలీవుడ్ మీడియా కోడై కూసింది. బ్రేకప్ తర్వాత తమన్నా–విజయ్‌లు వారి జీవితాల్లో బిజీ అయ్యారు. సినిమాలు, షూటింగ్స్, బిజినెస్ ఇతర వ్యవహారాల్లో తలమునకలయ్యారు. ఈ బాధ నుంచి బయటకు రావడానికి సినిమాలను పెంచారు తమన్నా. అలాగే ఇప్పటి వరకు గ్లామరస్ రోల్స్ చేసిన నో కిస్ రూల్‌ను పక్కాగా ఫాలో అయిన ఈ ముద్దుగుమ్మ.. ఈ నిబంధనను కూడా పక్కనపెట్టారు. ఇంటిమేట్ సీన్స్, బెడ్ సీన్స్‌లో నటించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. దీనికి తగినట్లుగానే రాగిణి ఎంఎంస్ 3 వంటి బోల్డ్ సినిమాలో నటించేందుకు అగ్రిమెంట్ మీద సంతకం చేసింది. ప్రస్తుతం తమిళంలో పురుషన్, హిందీలో వీవాన్ ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, వీ శాంతారామ్ బయోపిక్, రోహిత్ శెట్టి, జగన్ శక్తిలు తెరకెక్కించనున్న సినిమాలలో తమన్నా నటిస్తున్నారు. ఇవి కాకుండా మరిన్ని ప్రాజెక్ట్‌లు చర్చల దశలో ఉన్నాయి. అన్నింటిలోకి సిద్ధార్థ్ మల్హోత్రా సరసన నటిస్తోన్న వీవాన్ ఫోర్స్ ది ఫారెస్ట్ ముందు రిలీజయ్యే అవకాశం ఉంది.

# జీవో నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలి

- పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను కాపాడాలి.
- నష్టం కలిగించే శక్తి పాలసీని స్వస్తి చెప్పండి.
- స్కిల్ వర్సిటీలో అనుసంధానాన్ని అడ్డుకుంటాం.
- సాంకేతిక విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే సహించం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం/ సెప్టెంబర్ 5 / అక్షరం న్యూస్ –: : పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో అనుసంధానం చేయాలనే నిర్ణయాన్ని నిరసిస్తూ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాంకేతిక విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సింది పోయి, వ్యవస్థను బలహీనపరిచేలా నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు శాపంగా మారే శక్తి పాలసీని రద్దు చేసి, సాంకేతిక రంగంలో మెరుగైన అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలపై అసెంబ్లీలోనూ గళమెత్తుతామని, జీవో ఉపసంహరణ వరకు పోరాటాలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, ఎస్ కే ఫహీమ్ దాదా, వర్క అజిత్, తోట రాజు, ఖయ్యుమ్, రవికిరణ్, సలిగంటి నవీన్, వాడి కనకరాజు, ముత్యాల వినయ్, జావీద్, కాశి, కొయ్యడ రవి, సృజన్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక హంగులతో కొత్త బస్టాండ్లు

- సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళిక.
- ప్రయాణికులకు మెరుగైన వసతులు.
- నియోజకవర్గ నిధుల నుంచి రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నా....
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.





భద్రాద్రి కొత్తగూడెం/?కొత్తగూడెం/ సెప్టెంబర్ 5 / అక్షరం న్యూస్ –: ఎన్నో ఏళ్లుగా సమస్యలతో సతమతమవుతున్న బస్టాండ్లను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్ది, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా సాగుతున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం రాత్రి ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్‌తో కలిసి ఆయన కొత్తగూడెం బస్టాండ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో నెలకొన్న అధ్వాన పరిస్థితులను, వర్షాకాలంలో ప్రయాణికులు పడుతున్న తీవ్ర ఇబ్బందులను ఉన్నతాధికారులకు కూనంనేని స్వయంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన భవన నిర్మాణం కోసం తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల (సీడీఎఫ్) నుంచి తక్షణమే రూ.5 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగూడెం బస్టాండ్ సమగ్ర ఆధునికీకరణకు రూ.20 కోట్లు, పాల్వంచ బస్టాండ్‌ను నూతనంగా నిర్మించేందుకు మరో రూ.10 కోట్లతో సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఆర్టీసీ నిధులు సైతం జోడించి దాదాపు రూ.30 కోట్ల వ్యయంతో ఈ రెండు బస్టాండ్లను మోడ్రన్ హంగులతో పునర్నిర్మించేందుకు కసరత్తు వేగవంతం చేశామని తెలిపారు. అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు సకల సదుపాయాలు అందేలా పనుల్లో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు కందుల భాస్కర్ పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## దేశంలో పెరుగుతున్న ఫ్యాటీ లివర్ సమస్య వ్యాధి.. లక్షణాలు కనిపిస్తే నష్టం నివారించవచ్చు..



భారత్‌లో ఊబకాయం, మధుమేహం, ఇతర మెటబాలిక్ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఫ్యాటీ లివర్ వ్యాధిని ఇప్పుడు కేవలం కాలేయానికి సంబంధించిన సమస్యగా లేదా పెద్ద నగరాల్లో మాత్రమే కనిపించే అనారోగ్యంగా భావించలేం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ సమస్య వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా చాలా మందిలో ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకుండానే ఈ వ్యాధి అభివృద్ధి చెందుతుండటంతో, ముందస్తు గుర్తింపు, స్క్రీనింగ్ మరింత కీలకంగా మారాయి. ఫ్యాటీ లివర్ వ్యాధిని ప్రస్తుతం మెటబాలిక్ డిస్‌ఫంక్షన్-అసోసియేటెడ్ స్టియాటోటిక్ లివర్ డిసీజ్ (ఎంఏఎస్ఎల్‌డీ)గా పిలుస్తున్నారు. ఈ వ్యాధి అధికంగా మద్యం తీసుకునే వారికే వస్తుందనుకోవడం తప్పు. ఊబకాయం, టైప్-2 మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ వంటి సాధారణ ఆరోగ్య సమస్యలతో కూడా ఇది బలమైన సంబంధం కలిగి ఉంటుంది. దేశంలో ఈ పరిస్థితులు పెరుగుతుండటంతో ఫ్యాటీ లివర్ సమస్య కూడా ఎక్కువవుతోంది. ప్రస్తుతం ప్రతి ముగ్గురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ ఉండే అవకాశం ఉందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

### ఎలాంటి లక్షణాలు ఉంటాయి..

ఎంఏఎస్ఎల్‌డీ సాధారణంగా చాలా సంవత్సరాల పాటు నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. ప్రారంభ దశలో ప్రత్యేకమైన లక్షణాలు కనిపించకపోవడంతో చాలామందికి తమకు ఈ సమస్య ఉన్న విషయం తెలియదు. సాధారణ ఆరోగ్య పరీక్షలు లేదా ఇతర కారణాలతో వైద్య పరీక్షలు చేయించుకున్న సమయంలోనే కాలేయంలో మార్పులు బయటపడుతున్నాయి. అయితే చికిత్స లేకుండా వ్యాధి కొనసాగితే కాలేయంలో వాపు, మచ్చలు ఏర్పడటం, సిరోసిస్, కాలేయ వైఫల్యం, కాలేయ క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. కొన్ని సందర్భాల్లో కాలేయ మార్పిడి అవసరమయ్యే పరిస్థితి కూడా వచ్చే అవకాశం ఉంటుంది. ఫ్యాటీ లివర్ ప్రాధాన్యత కేవలం కాలేయానికి కలిగించే నష్టంతోనే పరిమితం కాదు. ఇది మధుమేహం, గుండె జబ్బులు, మెటబాలిక్ వ్యాధుల కారణంగా చిన్న వయసులోనే మరణించే ప్రమాదం పెరగడానికి కూడా ఒక సూచికగా ఉంటుంది. వ్యాధి ముదిరిన తర్వాత అవసరమయ్యే దీర్ఘకాలిక వైద్యం, పర్యవేక్షణ రోగులతో పాటు వారి కుటుంబాలపై ఆర్థికంగా, మానసికంగా కూడా గణనీయమైన భారాన్ని మోపుతుంది.

### కారణాలేంటి..

దేశంలో ఫ్యాటీ లివర్ కేసులు పెరగడానికి ఇటీవలి సంవత్సరాల్లో మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. అధిక కేలరీల ఆహారం తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం, ఎక్కువసేపు కూర్చునే జీవనశైలి, ఊబకాయం, మధుమేహం పెరుగుదలతో ఈ సమస్యకు సంబంధం ఉంది. గతంలో ఫైబర్, సంపూర్ణ ఆహారాలతో కూడిన సంప్రదాయ ఆహార విధానాల స్థానంలో ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, ప్యాకేజ్డ్ స్నాక్స్ ఎక్కువగా తీసుకునే పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఎక్కువ పని గంటలు, శారీరక శ్రమ తగ్గడం వంటి అంశాలు మెటబాలిక్ సమస్యలను మరింత పెంచుతున్నాయి. కాలక్రమేణా ఇవి ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు, కాలేయంలో అధిక కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్య ఇప్పుడు మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం కాలేదు. ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, పుణె, చెన్నై వంటి నగరాల్లో దీని ప్రాబల్యం 37 నుంచి 42 శాతం మధ్య ఉన్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. రూర్కీ, భోపాల్ వంటి నగరాల్లో ఈ రేటు 50 శాతం వరకు నమోదైనట్లు వెల్లడించారు. దీంతో ఫ్యాటీ లివర్ దేశవ్యాప్తంగా ఎదురవుతున్న మెటబాలిక్ ఆరోగ్య సమస్యగా మారింది.

### ముందే సంప్రదించాలి..

ఎంఏఎస్ఎల్‌డీని ఎదుర్కోవడంలో ప్రధాన సవాళ్లలో ఒకటి వ్యాధి ముదిరిన తర్వాతే చాలామంది వైద్యులను సంప్రదించడం. కాలేయంలో ఫైబ్రోసిస్, అంటే మచ్చలు ఏర్పడిన తర్వాతే కొందరికి సమస్య బయటపడుతోంది. అలసట, బలహీనత, పొత్తికడుపులో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి గణనీయంగా ముందుకు వెళ్లి ఉండే అవకాశం ఉంటుంది. అందుకే లక్షణాలు కనిపించే వరకు వేచి ఉండకుండా ముందుగానే మెటబాలిక్ స్క్రీనింగ్ చేయించుకోవడం ముఖ్యమని సూచిస్తున్నారు. సాధారణ లివర్ ఫంక్షన్ టెస్టులు (ఎల్ఎఫ్టీ) కాలేయానికి సంబంధించిన ప్రారంభ మార్పులను గుర్తించడంలో సహాయపడతాయి. అలాగే హెచ్‌బీఏ1సీ, ఫాస్టింగ్ బ్లడ్ గ్లూకోజ్, లిపిడ్ ప్రొఫైల్ వంటి పరీక్షల ద్వారా ఫ్యాటీ లివర్‌తో సంబంధం ఉన్న మధుమేహం, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ వంటి మెటబాలిక్ సమస్యలను గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి అల్ట్రాసౌండ్, ఫైబ్రోస్కాన్ వంటి ఇమేజింగ్ పరీక్షలతో కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం, ఫైబ్రోసిస్ స్థాయిని అంచనా వేయవచ్చు. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లో ప్రత్యేకమైన డయాగ్నస్టిక్ సదుపాయాలు, హెపటాలజీ నిపుణుల అందుబాటు పరిమితంగా ఉన్న నేపథ్యంలో ముందస్తు స్క్రీనింగ్ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

### నష్టం నివారించొచ్చు..

అయితే ఫ్యాటీ లివర్ విషయంలో ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ప్రారంభ దశలో గుర్తిస్తే కాలేయానికి కలిగే నష్టాన్ని చాలా వరకు నివారించవచ్చు. కొన్ని సందర్భాల్లో నష్టం తిరిగి సాధారణ స్థితికి వచ్చే అవకాశం కూడా ఉంటుంది. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం వంటి జీవనశైలి మార్పులు చికిత్సలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చిన కొన్ని చికిత్సా విధానాలు కూడా ఈ రంగంలో ఆశాజనక ఫలితాలను చూపిస్తున్నాయి. ఆరిజినేటర్ సెమాగ్లూటైడ్ వంటి కొత్తగా ఆమోదం పొందిన చికిత్సలు స్టియాటోహెపటైటిస్‌ను తగ్గించడంతోపాటు కాలేయ ఫైబ్రోసిస్‌ను తగ్గించడంలో సహాయపడినట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రయోజనాలు కేవలం బరువు తగ్గడం వల్ల మాత్రమే కాకుండా, కాలేయ ఆరోగ్యంపై మరింత విస్తృతమైన ప్రభావం ఉండే అవకాశం ఉందని సూచిస్తున్నారు. భారత్‌లో ఊబకాయం, మధుమేహం, ఇతర మెటబాలిక్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ఫ్యాటీ లివర్‌ను చిన్న సమస్యగా తీసుకోవడం సరికాదు. ప్రజల్లో అవగాహన పెంచడం, స్క్రీనింగ్ సదుపాయాలను విస్తరించడం, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి జోక్యం చేసుకోవడం ద్వారా దీని తీవ్రతను తగ్గించవచ్చు. ముఖ్యంగా లక్షణాలు కనిపించకముందే ఎంఏఎస్-ఎల్‌డీని గుర్తించడం అత్యంత కీలకం. ప్రారంభ దశలో జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి ముదరకుండా అడ్డుకోవడమే కాకుండా, అనేక సందర్భాల్లో కాలేయానికి కలిగే నష్టాన్ని తిరిగి తగ్గించే అవకాశం కూడా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# కార్మికోద్యమాలతోనే హక్కుల సాధన





- పెన్షన్, బోనస్ సుదీర్ఘ పోరాట ఫలితమే.
- కార్మికులు అనుభవించే ప్రతిహక్కు వెనుక కొమురయ్య త్యాగం ఉంది.
- ఒప్పందాలపై దుష్ప్రచారం మానుకోవాలి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- ఘనంగా కొమురయ్య 30వ వర్ధంతి.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 5 / అక్షరం న్యూస్ -: : సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం జీవితాంతం పోరాడిన యూనియన్ కొమరయ్య సేవలు చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొమరయ్య 30వ వర్ధంతి సందర్భంగా శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహంతో పాటు కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాల్లోని వివిధ గనులు, విభాగాల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కార్మికుల జీవితాల్లో నేడు అమలవుతున్న అనేక సంక్షేమ ఫలాలు కొమరయ్య వంటి నాయకుల త్యాగాల ఫలితమేనన్నారు. పదవీ విరమణ తర్వాత కార్మికులకు గౌరవప్రదమైన జీవనం అందించేందుకు రూ.350తో ప్రారంభమైన పెన్షన్ సాధించి ఆయన పెన్షన్ ప్రదాతగా నిలిచారని, దీపావళి బోనస్ హక్కుగా దక్కేలా పోరాడారని గుర్తుచేశారు. ఒకే సంస్థలో పనిచేసే కార్మికుల మధ్య వివక్ష ఉండకూడదనే ఉద్దేశంతో కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్ కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఆర్ఎల్సీ సమక్షంలో కుదిరిన కీలక ఒప్పందాలను జీర్ణించుకోలేక కొన్ని స్వార్థ కార్మిక సంఘాలు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నాయని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరే సంఘాలు విమర్శలు చేయడం సిగ్గుచేటని, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే ఇలాంటి అసత్య ప్రచారాలను తక్షణమే మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు శేషయ్య, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, ఏరియా బ్రాంచ్ కార్యదర్శులు జక్కుల గట్టయ్య, రమణమూర్తి, సుధాకర్, ఉపాధ్యక్షులు కత్తర్ల రాములు, క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.



### సాయంత్రం సమయంలో స్నాక్స్ తినాలని ఉంటే..

# ఈ ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంచుకోండి..

సాయంత్రం 5 గంటల సమయంలో ఆకలి వేయగానే చాలామంది వెంటనే ప్యాకెట్ స్నాక్స్, బిస్కెట్లు లేదా ఇతర ప్రాసెస్డ్ ఆహార పదార్థాల వైపు మొగ్గుచూపుతుంటారు. అయితే ఆకలిని తీర్చుకోవడానికి తప్పనిసరిగా ప్యాకెట్ ఫుడ్‌నే ఆశ్రయించాల్సిన అవసరం లేదు. మన ఇంటి వంటగదిలోనే ప్రోటీన్, ఫైబర్‌తో పాటు శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఎన్నో ఆరోగ్యకరమైన స్నాక్స్ ఉన్నాయి. వీటిని సులభంగా తయారు చేసుకోవచ్చు. వేయించిన శనగలు (భునా చనా) సాయంత్రం ఆకలి తీర్చుకోవడానికి మంచి ఎంపిక. ఇవి కరకరలాడుతూ ఉండడమే కాకుండా ప్రోటీన్, ఫైబర్‌కు మంచి వనరు. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగించడంలో ఇవి సహాయపడతాయి. ఆఫీసులో లేదా ఇంట్లో చిన్న మొత్తంలో గాలి చొరబడని డబ్బాలో పెట్టుకుని తినవచ్చు. రుచికి కొద్దిగా నల్ల ఉప్పు, వేయించిన జీలకర్ర పొడి లేదా కారం కలుపుకోవచ్చు. అయితే పెద్ద ప్యాకెట్ నుంచి నేరుగా తినకుండా, ముందుగానే చిన్న పరిమాణంలో తీసుకోవడం మంచిది.

### మఖనా, పల్లీల చాట్..

మఖానా, పల్లీలతో తయారు చేసే చాట్ కూడా సాయంత్రం వేళకు రుచికరమైన, పోషకమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది. ప్యాకెట్‌లో దొరికే ఎక్కువ ఉప్పు కలిగిన స్నాక్స్‌కు బదులుగా వేయించిన మఖానాను తీసుకోవచ్చు. వేరుశనగలు ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తాయి. వేయించిన మఖానా, వేరుశనగలను కొద్దిగా నెయ్యి, అవసరమైన మసాలాలతో కలిపి సులభంగా చాట్‌లా తయారు చేసుకోవచ్చు. అయితే ఈ కాంబినేషన్‌ను ఎక్కువగా తినే అవకాశం ఉంటుంది కాబట్టి పరిమాణంపై నియంత్రణ అవసరం. ఒక గుప్పెడు సరిపోతుంది. ఆకలి ఎక్కువగా ఉన్నప్పుడు పనీర్ ముక్కలు కూడా సులభమైన ప్రోటీన్ రిచ్ స్నాక్‌గా ఉపయోగపడతాయి. పనీర్‌ను నేరుగా తినవచ్చు లేదా తవాపై స్వల్పంగా వేడి చేసి, కొద్దిగా మసాలా కలుపుకోవచ్చు. ఇందులోని ప్రోటీన్ కడుపు నిండిన అనుభూతిని పెంచడంలో సహాయపడటంతో పాటు భోజనాల మధ్య వచ్చే చిరుతిండి కోరికలను తగ్గించడం లో ఉపయోగపడతాయి. మొలకెత్తిన పెసలు కూడా పోషకాలు సమృద్ధిగా ఉండే మరో మంచి ఎంపిక. వీటిలో ప్రోటీన్, ఫైబర్‌తో పాటు పలు విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఉడికించిన పెసర మొలకలకు టమాటా, ఉల్లిపాయ, నిమ్మరసం, చాట్ మసాలా కలిపి త్వరగా చాట్ తయారు చేసుకోవచ్చు. ఇది తేలికగా, రుచికరంగా ఉండటంతో పాటు సాయంత్రం ఆకలిని తీర్చే పోషకమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది.



### సత్తు పానీయం..


వేయించిన శనగపిండితో తయారయ్యే సత్తు పానీయం కూడా సాయంత్రం వేళకు మంచి ప్రత్యామ్నాయం. చల్లటి నీటిలో సత్తు, నిమ్మరసం, జీలకర్ర కలిపి సులభంగా తయారు చేసుకోవచ్చు. ఇది ప్రోటీన్, ఫైబర్‌ను అందించడంతో పాటు చక్కెర ఎక్కువగా ఉండే ప్యాకెట్ పానీయాలకు బదులుగా మరింత పోషకమైన ఎంపికగా నిలుస్తుంది. కాబట్టి సాయంత్రం 5 గంటల సమయంలో ఆకలి వేసినప్పుడు వెంటనే ప్యాకెట్ స్నాక్స్ వైపు వెళ్లాల్సిన అవసరం లేదు. భునా చనా, మఖానా-వేరుశనగ చాట్, పనీర్, మొలకలు, సత్తు వంటి మన దేశీయ ఆహార పదార్థాలతోనే రుచికరమైన, కడుపు నింపే, పోషకమైన సాయంత్రం స్నాక్స్‌ను సులభంగా సిద్ధం చేసుకోవచ్చు.

## లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కాఫీ.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..

ప్రతిరోజూ ఉదయం చాలామందికి కాఫీతోనే రోజు మొదలవుతుంది. నిద్రమత్తును తొలగించి చురుకుదనం పెంచే కాఫీకి మరో ప్రయోజనం కూడా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. కాఫీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొన్ని కాలేయ సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి. అయితే కాఫీ ఎంత మోతాదులో తీసుకోవాలి, దాని ప్రయోజనాలు కేవలం కెఫైన్ వల్లేనా అనే అంశాలపై కూడా పరిశోధనలు జరిగాయి. శరీరంలో కాలేయం కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఆహారం ద్వారా లభించే పోషకాలను ప్రాసెస్ చేయడం, శరీరంలోని వ్యర్థాలను తొలగించడం, అనేక ముఖ్యమైన శారీరక విధులను నిర్వహించడం వంటి పనులను కాలేయం చేస్తుంది. ఆహారం, వ్యాయామం, మద్యం తీసుకునే అలవాటు వంటి జీవనశైలి అంశాలు కాలేయ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ నేపథ్యంలో కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కాఫీకి ఏమైనా పాత్ర ఉందా అనే విషయంపై పరిశోధకులు దృష్టి సారించారు.

### భారీగా తగ్గిన లివర్ వ్యాధుల ప్రమాదం..

దాదాపు 5 లక్షల మందిపై నిర్వహించిన ఒక అధ్యయనాన్ని పరిశీలించగా, కాఫీ తాగని వారితో పోలిస్తే కాఫీ తాగే వారిలో దీర్ఘకాలిక కాలేయ వ్యాధులతో మరణించే ప్రమాదం 49 శాతం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా 4.32 లక్షల మందికి పైగా పాల్గొన్న పలు అధ్యయనాల సమీక్షలో రోజుకు అదనంగా రెండు కప్పుల కాఫీ తీసుకోవడం సిరోసిస్ ముప్పు 44 శాతం తక్కువగా ఉండటంతో సంబంధం ఉన్నట్లు తేలింది. సిరోసిస్ అనేది కాలేయ కణజాలం దెబ్బతిని, కాలేయం సాధారణంగా పనిచేయడాన్ని ప్రభావితం చేసే తీవ్రమైన పరిస్థితి. కాలేయ క్యాన్సర్‌లో అత్యంత సాధారణమైన ప్రాథమిక రకం అయిన హెపటోసెల్యులార్ కార్సినోమా (హెచ్‌సీసీ)పై కూడా కాఫీ ప్రభావాన్ని పరిశోధించారు. 22 లక్షల మందికి పైగా పాల్గొన్న అధ్యయనాల మెటా-అనాలిసిస్‌లో రోజుకు అదనంగా రెండు కప్పుల కాఫీ తాగడం వల్ల ఈ రకమైన కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం 35 శాతం తక్కువగా ఉండటంతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు.



### కేవలం కెఫైన్ మాత్రమే కాదు..

కాఫీలో ఉండే ప్రయోజనాలు కేవలం కెఫైన్ వల్లే కావని పరిశోధనలు చెబుతున్నాయి. కెఫైన్ ఉన్న కాఫీతో పాటు డీక్యాఫినేటెడ్ కాఫీ కూడా మెరుగైన కాలేయ ఆరోగ్య ఫలితాలతో సంబంధం కలిగి ఉన్నట్లు కొన్ని అధ్యయనాల్లో కనిపించింది. దీనిని బట్టి కాఫీలో సహజంగా ఉండే ఇతర సమ్మేళనాలు కూడా కాలేయానికి ప్రయోజనం కలిగించడంలో కీలకపాత్ర పోషించే అవకాశం ఉందని అంటున్నారు. రోజుకు 3 నుంచి 4 కప్పుల కాఫీ తీసుకునే వారిలో కాలేయానికి సంబంధించిన కొన్ని మెరుగైన ఫలితాలతో బలమైన సంబంధం ఉన్నట్లు ఒక విస్తృత యూకే అధ్యయనం సూచించింది. అయితే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోజుకు 3 లేదా 4 కప్పుల కాఫీ తాగాల్సిన అవసరం లేదని నిపుణుల అభిప్రాయం. వ్యక్తిగతంగా కాఫీని ఎంతవరకు తట్టుకోగలరనే అంశం కూడా ముఖ్యమే.

### అధికంగా చక్కెర వద్దు..

అంతేకాకుండా కాఫీలో అధికంగా చక్కెర లేదా క్రీమ్ కలిపి తీసుకుంటే దాని మొత్తం పోషక విలువ మారుతుంది. అందువల్ల కాలేయ ఆరోగ్యం కోసం కాఫీపై మాత్రమే ఆధారపడకుండా, సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ఆరోగ్యకరమైన బరువు, మద్యం వినియోగాన్ని నియంత్రించడం వంటి జీవనశైలి అలవాట్లపై కూడా దృష్టి పెట్టడం ముఖ్యం. ఉదయం తాగే ఒక కప్పు కాఫీ కేవలం నిద్రమత్తును తొలగించడానికే కాకుండా కాలేయ ఆరోగ్యంతోనూ సంబంధం కలిగి ఉంటుందని ఈ పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే కాఫీ తీసుకోవడం వల్ల కాలేయ వ్యాధులను పూర్తిగా